# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 24-11-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:303 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### హైదరాబాద్‌లో తీవ్ర విషాదం..

హైదరాబాద్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆరు నెలల క్రితం పెద్ద కుమార్తె ఆత్మహత్య చేసుకున్న విషాదం నుంచి కోలుకోకముందే, ఆ కుటుంబంలో మిగిలిన ముగ్గురూ బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ హృదయ విదారక ఘటన అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.









## తెలంగాణ డీసీసీలకు కొత్త అధ్యక్షులు

- జాబితాను అధికారికంగా ప్రకటించిన కేసీ వేణుగోపాల్
- సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత ఇచ్చిన కాంగ్రెస్ అధిష్ఠానం
- 33 జిల్లాలు, 3 కార్పొరేషన్లకు కొత్త అధ్యక్షుల ఎంపిక

హైదరాబాద్,నవంబర్23,(నిజం చెప్తుతాం) తెలంగాణ కాంగ్రెస్‌లో సంస్థాగత నియామకాల ప్రక్రియను అధిష్ఠానం పూర్తి చేసింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులను నియమిస్తూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. మొత్తం 33 జిల్లాలతో పాటు, 3 నగర కార్పొరేషన్లకు కూడా కొత్త అధ్యక్షులను నియమించారు.




### పాలమూరు దాహార్తిని తీర్చిన ఘనత

# సత్యసాయి ట్రస్టుదే

## ప్రభుత్వాలతో పోటీపడి సేవ చేశారు

- పుట్టపర్తిలో సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు
- హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణలోనూ అధికారికంగా సత్యసాయి వేడుకలు జరుపుతామని ప్రకటన
- సత్యసాయికి సీఎం రేవంత్ రెడ్డి ఘన నివాళి

'మానవ సేవే మాధవ సేవ' అనే సూత్రాన్ని కేవలం ప్రవచించడమే కాకుండా, ఆచరణలో చూపి ప్రభుత్వాలతో పోటీపడి ప్రజలకు ఉచిత విద్య, వైద్య సేవలు అందించిన మహనీయుడు శ్రీ సత్యసాయి బాబా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పేదలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను, ప్రాణం నిలిపే వైద్య సేవలను అందించి ప్రజల హృదయాల్లో భగవంతుడిగా నిలిచిపోయారని ఆయన అన్నారు.

హైదరాబాద్,నవంబర్23,(నిజం చెప్తుతాం) పుట్టపర్తిలో ఆదివారం జరిగిన శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాబా శత జయంతి వేడుకల్లో పాలుపంచుకోవడం తనకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. సత్యసాయి జన్మించి నడయాడిన ఈ నేల ఎంతో పవిత్రమైనదని, ప్రపంచ నలుమూలల నుంచి ప్రముఖులు ఈ వేడుకలకు హాజరుకావడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ప్రజలలోనే భగవంతుడిని చూసి, ప్రేమతో వారిని గెలుచుకున్న గొప్ప వ్యక్తి సత్యసాయి అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఆయన చేసిన నిస్వార్థ సేవలే ఆయన్ను దైవంగా పూజించేలా చేశాయని అన్నారు.

### 28న అమరావతికి కేంద్ర మంత్రి

# నిర్మలా సీతారామన్

- ఆర్బీఐ సహా 25 బ్యాంకులకు భూమిపూజ చేయనున్న కేంద్ర మంత్రి
- హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- రాజధానిని ఆర్థిక కేంద్రంగా మార్చే దిశగా కీలక అడుగు



అమరావతి,నవంబర్23,(నిజం చెప్తుతాం) ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ఘట్టానికి రంగం సిద్ధమైంది. రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా అమరావతిని తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా, ఈ నెల 28న ఒకేసారి 25 బ్యాంకుల భవన నిర్మాణాలకు భూమి పూజ జరగనుంది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేయనున్నారు. అమరావతిలోని సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయం సమీపంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

### చరిత్ర సృష్టించిన

# భారత మహిళలు

## తొలి అంధుల టీ20 ప్రపంచకప్ కైవసం

- ఫైనల్‌లో నేపాల్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం
- టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా నిలిచిన భారత జట్టు
- ఫైనల్‌లో 44 పరుగులతో రాణించిన ఖులా షరీర్






### నాణ్యత, సాంకేతికతపై

# రాజీ వద్దు

- రాష్ట్రంలోని అన్ని రహదారులను గుంతల రహితంగా మార్చాలన్న సీఎం చంద్రబాబు
- అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం చంద్రబాబు

అమరావతి,నవంబర్23,(నిజం చెప్తుతాం) కూటమి ప్రభుత్వంలో రహదారుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. రాబోయే డిసెంబర్ చివరి నాటికి రాష్ట్రంలోని అన్ని రహదారులను గుంతల రహితంగా మార్చాలని అధికారులను ఆదేశించారు.

## జైలుకు సరఫరా చేసే అరటి గెలల్లో సిగరెట్లు, గంజాయి

- శివమొగ్గ జైలులో భద్రతా వైఫల్యం
- జైలులోని క్యాంటీన్ కు చేర్చిన స్మగ్లర్లు
- అధికారుల తనిఖీలో బయటపడ్డ సిగరెట్ ప్యాకెట్లు, డ్రగ్స్

నవంబర్23,(నిజం చెప్తుతాం) ఖైదీలకు పంచేందుకు తెప్పించిన అరటి పళ్లలో డ్రగ్స్ బయటపడడంతో కర్ణాటకలోని శివమొగ్గ జైలులో కలకలం రేగింది. తనిఖీలో అరటి గెలల్లో నీట్ గా ప్యాక్ చేసిన వస్తువులు ఒక్కొక్కటిగా బయటపడుతుంటే అధికారులు నివ్వెరపోయారు. జైలులోని క్యాంటీన్ కేంద్రంగా ఈ దందా కొనసాగుతోందని గుర్తించి బాధ్యులైన అధికారులను గుర్తించేందుకు ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు.




### పుట్టపర్తిలో మంత్రి లోకేశ్

# ప్రజాదర్బార్

- సామాన్య ప్రజలు, కార్యకర్తల నుంచి వినతుల స్వీకరణ
- గత ప్రభుత్వంలో అక్రమ కేసులు, భూ కబ్జాలపై ఫిర్యాదులు



అమరావతి,నవంబర్23,(నిజం చెప్తుతాం) రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పుట్టపర్తిలోని తన క్యాంపు కార్యాలయంలో 74వ రోజు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిని కలిసేందుకు శ్రీ సత్యసాయి జిల్లా నలుమూలల నుంచి సామాన్య ప్రజలు, టీడీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన లోకేశ్, వారి సమస్యలను ఓపికగా విని వినతిపత్రాలు స్వీకరించారు.



### సత్యసాయికి చంద్రబాబు, లోకేశ్

# ఘన నివాళి


- భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా నివాళులు
- సాయి చూపిన సేవా మార్గాన్ని స్మరించుకున్న చంద్రబాబునాయుడు

అమరావతి,నవంబర్23,(నిజం చెప్తుతాం) భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. సాయిబాబా అందించిన సేవలను, బోధనలను స్మరించుకుంటూ సోషల్ మీడియా వేదికగా తమ అభిప్రాయాలను పంచుకున్నారు.


### విమాన ప్రయాణికులకు

# గుడ్ న్యూస్

- చివరి నిమిషంలో టికెట్ రద్దు చేసినా 80 శాతం రీఫండ్
- విమాన టికెట్‌లోనే అంతర్నిర్మితంగా ఇన్సూరెన్స్ సౌకర్యం



న్యూఢిల్లీ,నవంబర్23,(నిజం చెప్తుతాం) విమాన ప్రయాణికులకు కేంద్ర ప్రభుత్వం త్వరలో ఒక శుభవార్త అందించనుంది. అత్యవసర కారణాలతో ప్రయాణానికి కొన్ని గంటల ముందు టికెట్ రద్దు చేసుకున్నా, ఇకపై టికెట్ మొత్తంలో సింహభాగం వెనక్కి రానుంది. విమాన టికెట్‌లోనే అంతర్లీనంగా ట్రావెల్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని ప్రవేశపెట్టడం ద్వారా, చివరి నిమిషంలో టికెట్ రద్దు చేసుకున్నా 80 శాతం వరకు రీఫండ్ పొందేలా కొత్త విధానాన్ని తీసుకురావాలని కేంద్రం యోచిస్తోంది. రానున్న 2-3 నెలల్లో ఈ విధానాన్ని అమలు చేసేందుకు పౌర విమానయాన శాఖ కసరత్తు చేస్తోంది.



### వైసీపీ హయాంలో 20 కోట్ల

# కల్తీ లడ్డూలు

- వైసీపీ హయాంలో కల్తీ నెయ్యితో శ్రీవారి లడ్డూలు
- సిట్ విచారణలో వెలుగులోకి వచ్చిన సంచలన విషయాలు
- 20 కోట్ల లడ్డూల్లో పామాయిల్, రసాయనాల వాడకం

అమరావతి,నవంబర్23,(నిజం చెప్తుతాం) తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదం తయారీలో భారీ అక్రమాలు జరిగినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణలో వెలుగులోకి వచ్చింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో 2019 నుంచి 2024 మధ్య ఏకంగా 20.01 కోట్ల లడ్డూలను కల్తీ నెయ్యితో తయారు చేసినట్లు తేలింది.

## శబరిమలకు రికార్డు స్థాయిలో భక్తుల రాక

- భక్తులతో కిటకిటలాడుతున్న శబరిమల అయ్యప్ప ఆలయం
- తొలి వారంలోనే 5.75 లక్షల మందికి పైగా దర్శనం చేసుకున్నారన్న అధికారులు

కేరళలోని శబరిమల అయ్యప్ప క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతోంది. మండల-మకరవిలక్కు వార్షిక తీర్థయాత్ర నేపథ్యంలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. యాత్ర మొదలైన తొలి వారంలోనే ఏకంగా 5.75 లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని అధికారులు ప్రకటించారు.



# అల్పపీడన ప్రభావం

## తమిళనాడులో దంచికొడుతున్న వానలు

- తమిళనాడులో విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాలు
- దక్షిణ అండమాన్ సముద్రంలో బలపడుతున్న అల్పపీడనం
- 16 జిల్లాలకు భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన



నవంబర్23,(నిజం చెప్తుతాం) బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో పొరుగు రాష్ట్రం తమిళనాడులో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దక్షిణ అండమాన్ సముద్రంలో కేంద్రీకృతమైన ఈ అల్పపీడనం మరింత బలపడటంతో నేడు రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటించింది. ఈ నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యగా 16 జిల్లాలకు హెచ్చరికలు జారీ చేసింది.

# చరిత్ర సృష్టించిన భారత మహిళలు..

భారత మహిళల అంధుల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. మొట్టమొదటిసారిగా నిర్వహించిన మహిళల అంధుల టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకుని సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. కొలంబో వేదికగా జరిగిన ఫైనల్‌లో నేపాల్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి విశ్వవిజేతగా నిలిచింది. టోర్నమెంట్ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత జట్టు, ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయంగా టైటిల్‌ను ముద్దాడింది. ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది. భారత బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు నేపాల్ బ్యాటర్లు తడబడ్డారు. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి నేపాల్ జట్టు 114 పరుగులు మాత్రమే చేయగలిగింది. అనంతరం 115 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు, కేవలం 12.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఖులా షరీర్ 27 బంతుల్లో 4 ఫోర్లతో అజేయంగా 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారునవంబర్ 11న ఢిల్లీలో ప్రారంభమైన ఈ టోర్నీలో భారత్, నేపాల్, పాకిస్థాన్, ఆస్ట్రేలియా, శ్రీలంక, అమెరికా జట్లు పాల్గొన్నాయి. సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై 9 వికెట్ల తేడాతో గెలిచి భారత్ ఫైనల్‌కు చేరింది. ఈ చారిత్రక విజయం దేశంలో అంధుల క్రికెట్‌కు మరింత గుర్తింపు, ప్రోత్సాహం లభించడానికి మార్గం సుగమం చేస్తుందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.

# పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా.. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నియామకం

రామగుండం నవంబర్ 23,( నిజం న్యూస్) పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా..రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ని మరోసారి నియమిస్తూ,పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది.జిల్లా అభివృద్ధి,పార్టీ బలోపేతం,ప్రజాసేవ పట్ల ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ చూపిన కృషిని పరిగణనలోకి తీసుకొని ఈ కీలక బాధ్యతలను వరుసగా రెండోసారి అప్పగించారు..గత కొంతకాలంగా పార్టీ కార్యకర్తలను సమన్వయం చేస్తూ,కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లో విస్తృతంగా చేరవేస్తూ,ప్రజా సమస్యల పరిష్కారంలో.. ముందుండి వ్యవహరిస్తూ జిల్లా రాజకీయాలకు నూతన దిశా నిర్దేశం చేసిన, నాయకుడిగా రాజ్ ఠాకూర్ ప్రత్యేక గుర్తింపు పొందారు.



# అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు..





రామగుండం నవంబర్ 23, (నిజం న్యూస్) రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ రెండవసారి పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా..ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. రామగుండం నియోజకవర్గం అభివృద్దె ధ్యేయంగా,పనిచేస్తున్న రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ మీద ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్నటువంటి సోషల్ మీడియా తప్పుడు ప్రచారాన్ని వారు తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా..ప్రత్యేకమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్న ఎమ్మెల్యేని టార్గెట్ చేస్తూ,తప్పుడు ప్రచారాలు చేస్తున్న ప్రతిపక్ష నాయకులను వారి తీరును తీవ్రంగా..ఖండిస్తూ మీ టార్గెట్ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అయితే, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ టార్గెట్ మాత్రం రామగుండం నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే అని అన్నారు.గత చరిత్రలో లేని విధంగా అనేకమైన ప్రభుత్వ శాఖల సమన్వయంతో..వందల కోట్ల రూపాయల నిధులతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే విధంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రయాణం సాగుతున్నదని,అన్నారు ఈ అభివృద్ధి కార్యక్రమాలు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో రాబోయే ఎన్నికలలో ప్రతిపక్ష పార్టీల నాయకుల మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుందని వారికి రాజకీయ నిరుద్యోగం తప్పదని, భావిస్తున్నటువంటి కొంతమంది రాజకీయ నిరుద్యోగులు అనవసరమైన ఆరోపణలు సత్యదూరమైన అపనిందలు వేస్తా ఉంటే..రాబోయే కాలంలో రామగుండం నియోజకవర్గ ప్రజలు మీ భవిష్యత్తును అద పాతాళానికి తొక్కి పెడతారని తెలియజేస్తూ,రాజ్ ఠాకూర్ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ..రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కాకుండా రామగుండం లోని,అనేకమైన దేవాలయాల నిర్మాణంతో..ఈ ప్రాంతంలో ఆధ్యాత్మిక శోభను తెచ్చే విధంగా తన పాలన కొనసాగుతున్న విషయాన్ని ప్రతిపక్ష పార్టీల నాయకులకు గుర్తు చేస్తూ.. అనవసరమైన ఆరోపణలు చేస్తామంటే ఇకపై ఊరుకునే సమస్య లేదని,ప్రతిపక్ష పార్టీల నాయకులను తీవ్రంగా హెచ్చరించారు.అనంతరం రెండవసారి పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కా సింగ్ కి అంతర్గాం మండల పార్టీ అంతర్గా మండల ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు.తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో.. నిర్వహించిన ఈ కార్యక్రమంలో..అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు.

## ఘనంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జయంతి ఉత్సవాలు

రామగుండం నవంబర్ 23,( నిజం న్యూస్) పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో.. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో..భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో



భాగంగా,సత్య సాయి బాబా చిత్రపటానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు పూలమాలవేసి,వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో..జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి సురేష్,వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్,జిల్లా సత్యసాయి సేవా ట్రస్ట్ కన్వీనర్ లక్ష్మీనారాయణ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# తల్లి తండ్రిని కోల్పోయి అనాధలైన కుటుంబ సభ్యులు ఆదుకున్న ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్

సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 23,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని సర్వేలు గ్రామానికి చెందిన శ్రీరామోజు ప్రభాకరా చారి,గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు.కొన్ని సంవత్సరాల క్రితం ప్రభాకర చారి భార్య కూడా మరణించడం జరిగింది.వీరికి ముగ్గురి సంతానం ఒక అమ్మాయి ఇద్దరు అబ్బాయిలు ఇప్పుడు వీరికి కుటుంబ పెద్దదిక్కు లేకుండా అనాధలుగా మిగిలిపోయారు.ఈ విషయం తెలుసుకున్న భాస్కర్ తక్షణ స్పందించి ఈ ఎల్ వి ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ గారిచే ప్రభాకరా చారి దశదిన కర్మ కోసం క్వింటాల్



బియ్యాన్ని తన ఈ ఎల్ వి సేవా సైన్యంతో అందించడం జరిగింది.వారికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ను ఇచ్చారు. త్వరలోనే విచ్చేసి కుటుంబాన్ని పరామర్శించి తగు ఆర్థిక సహాయం చేస్తానని తనటీం తో కుటుంబ సభ్యులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్వేలు ఈ ఎల్ వి టీం సభ్యులు,సర్వేలు యువజన సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి

**- తుడుం రాజేందర్, జాతీయ అధ్యక్షుడు ,**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి నవంబర్ 23(నిజం న్యూస్)ప్రస్తుతం తెలంగాణలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు తక్షణ ప్రాతినిధ్యం కల్పించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (%ఛీూ=ణ% ఇండియా) జాతీయ అధ్యక్షులు తుడుం రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తన స్వగ్రామం పత్తిపాకలో జరిగిన సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు దైనంపల్లి మల్లికార్జున్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాసాని నర్సింగరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త యాదగిరి, వరంగల్ జిల్లా అధ్యక్షులు అడ్డరాజు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు సుధమల్ల ప్రశాంత్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా తుడుం రాజేందర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ వేగంగా జరుగుతున్న ఈ సందర్భంలో, వికలాంగులకు ప్రాతినిధ్యం ఇవ్వడం ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారంలేదని చెప్పారు. వికలాంగులు కోరేది ప్రత్యేక రిజర్వేషన్ కాదు, కేవలం న్యాయమైన ప్రాతినిధ్యం మాత్రమే అని తెలిపారు. ఈ ఎన్నికల నుంచే వికలాంగులకు స్థానిక సంస్థల్లో చోటు కల్పించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.చత్తీస్‌గఢ్, రాజస్థాన్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో



ఇప్పటికే స్థానిక సంస్థల్లో వికలాంగులను నామినేటెడ్ సభ్యులుగా నియమిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. జాతీయ కాంగ్రెస్ పార్టీలో కూడా ఇదే అంశం మ్యానిఫెస్టోలో హామీగా ఉన్నందున, తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంటే రాహుల్ గాంధీ సైతం అభినందిస్తారని తెలిపారు.వికలాంగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరిస్తోందని, ప్రజాపాలన కార్యక్రమాన్ని కూడా ముఖ్యమంత్రి వికలాంగులతో ప్రారంభించారని రాజేందర్ అన్నారు. ఈ అంశాన్ని రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లామని, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అండ్లూరి లక్ష్మణ్‌కుమార్, కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య ప్రత్యేక చొరవ తీసుకుని చర్యలు తీసుకోవాలని కోరారు.

# 356 సర్వే నెంబర్ పంటభూములకు వెంటనే పట్టాలు-పాస్ బుక్స్ ఇవ్వాలి

**- ఎం.సిపిఐ(యు) మండల కార్యదర్శి జన్ను రమేష్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి నవంబర్ 23(నిజం న్యూస్)చెన్నారావుపేట మండల కేంద్రంలో భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఐక్య (ఎం.సిపిఐ%-%యు) ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహించిన సమావేశంలో మండల కార్యదర్శి జన్ను రమేష్ రైతుల సమస్యలపై మాట్లాడారు.జన్ను రమేష్ మాట్లాడుతూచెన్నారావుపేట, ఖాదర్‌పేరు, జోసిపేట గ్రామాల్లో ఉన్న 356 సర్వే నెంబర్ అసైన్మెంట్ పంట భూములకు ప్రభుత్వం వెంటనే పట్టాలు చేసి, పట్టాదార్ పాస్‌బుక్స్ జారీ చేయాలని డిమాండ్ చేశారు.1971లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నాలుగెకరాల 13 గుంటల చొప్పున వ్యవసాయ భూములు కేటాయించి, బావులు తవ్వించి, ఎద్దులబండ్లు అందజేసి వ్యవసాయం ప్రారంభించేలా సాయపడ్డ విషయాన్ని గుర్తుచేశారు. అలాగే నివాసగృహాలు నిర్మించి ఇచ్చినట్లు తెలిపారు. 1979%-%80లో పాస్‌బుక్స్ మంజూరు చేయడం జరిగిందని, అప్పటి నుంచి రైతులు ఈ భూములను సాగు చేసుకుంటూ కుటుంబాలను పోషిస్తున్నారని చెప్పారు.2001లో అసైన్మెంట్ కమిటీ వందల ఎకరాలను ఆమోదించి చాలామంది రైతులకు లావు పట్టాదార్ పాస్‌బుక్స్ ఇచ్చినప్పటికీ, 356 సర్వే నెంబర్ రైతులు ఇప్పటికీ




పట్టాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.పట్టాలు%-%పాస్‌బుక్స్ లేవని కారణంగా ప్రభుత్వ రుణాలు, బ్యాంకు రుణాలు, రుణమాఫీ, సహకార సంఘాల ద్వారా వచ్చే సౌకర్యాలు ఒక్కటీ అందడం లేదని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఏ ప్రభుత్వం వచ్చినా, అధికారులు%-%ప్రజాప్రతినిధులు మారినా ఈ సమస్య మాత్రం అలాగే ఉందని పేర్కొన్నారు.ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి ద్వారా ఈ 356 సర్వే నెంబర్ భూములకు వెంటనే పట్టాలు జారీ చేసి పాస్‌బుక్స్ అందించాలి అని జన్ను రమేష్ ప్రభుత్వాన్ని కోరారుఈ కార్యక్రమంలో కోరేమియా అబ్బదాసి అశోక్, మొర్రి శ్రీను, రాజిరెడ్డి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా..రెండవసారి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

రామగుండం నవంబర్ 23,( నిజం న్యూస్) 8వ కాలనీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో సంబరాలు. బాణాసంచా,స్వీట్ల పంపిణీ నిర్వహించారు.ముఖ్యఅతిథి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్ మాట్లాడుతూ...ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పెద్దపెల్లి జిల్లా స్థాయిలో మమేకమై, విస్తృతస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రచారాలు చేస్తూ,మొన్న జరిగిన ఎమ్మెల్యే ఎన్నికలు,ఎంపీ ఎలక్షన్లు,ఎమ్మెల్సీ ఎన్నికల్లో..చురుగ్గా పని చేస్తూ,జిల్లాలో తనదైన ముద్ర వేసుకుంటున్నా రాజ్ ఠాకూర్ ని అధిష్టానం గుర్తించి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు,రెండవసారి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇవ్వడం సంతోషకరమని రానున్న స్థానిక ఎన్నికల్లో పెద్దలు శ్రీధర్ బాబు మరియు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సూచన మేరకు,ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని,రానున్న రోజుల్లో..అధిష్టానం పెద్దల సహకారంతో ఉన్నతమైన స్థానంలో రాజ్ ఠాకూర్ ఉండాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో..మాజీ కార్పొరేటర్ సాగంటి



శంకర్,మాజీ సర్పంచ్ సదానందం, మార్కరాజు,దేవనపల్లి చక్రపాణి,అనుము రాములు,రేషవేని కేశవులు.మెరుగు రాజేష్,ఇరికి మహేష్. ఓదెల కుమార్,పూజారి రాకేష్,సాదుల శ్రీనివాస్,మారం కుమార్,మారుపాక ఓదెలు,గరిగంటి సతీష్,మాదాటి రవీందర్ రెడ్డి,మంతెన కొమురయ్య,బాలు, యాదగిరి,నాగరాజు, మహేందర్ రెడ్డి,తాటిపల్లి దేవయ్య,జి రమేష్,జంపయ్య, యాకూబ్ భాష, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# బైకు దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్

రామగుండం నవంబర్ 23,( నిజం న్యూస్) రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మార్కండేయ కాలనీలో తేదీ :17.11.2025 రోజున, అర్ధరాత్రి జరిగిన బైకు దొంగతనం కేసులో.. సిఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో..ఎస్ఐ కే. రమేష్ మరియు క్రైమ్ పార్టీ సిబ్బంది ఇట్టి కేసును చేదించి, ఆదివారం రోజున, అమర్వాది మందమర్రి కి చెందిన,నిందితుడు చెరుకుల సాయిచరణ్ ను అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించారు. నిందితుడి నుండి దొంగిలించబడిన రాయల్ ఎన్ఫీల్డ్ బండిని,రికవరీ చేసినారు.



## జిల్లా కాంగ్రెస్ పగ్గాలు పట్టిన ఎమ్మెల్యే ఐలయ్య ను సన్మానించిన ఏజాస్

ఆలేరు నవంబర్ 23 (నిజం చెపుతాం)జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రభుత్వ విప్,ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఏ.ఎజాస్ శాలువాను కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎజాస్ మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీకి ఐలన్న నాయకత్వం లభించడం పార్టీకి శక్తివంతమైన బలం అని,ఆయన నేతృత్వంలో జిల్లా కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ విప్‌గా ప్రభుత్వ కార్యక్రమాలకు బలంగా అండగా నిలుస్తూ,ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఐలన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం ప్రాంత అభివృద్ధికి,పార్టీ విస్తరణకు దోహదం చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 7వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాసుల భాస్కర్,ఆలేరు యూత్ కాంగ్రెస్ టౌన్



నాయకులు కంసాని మహేష్,పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు

# లేబర్ కోడ్ అమలు నోటిఫికేషన్ వెంటనే ఉపసంహరించుకోవాలి

**- సిఐటియు జిల్లా కోశాధికారి ఎండి పాషా**
**- సిఐటియు ఆధ్వర్యంలో నోటిఫికేషన్ జీవో పత్రాలు దగ్ధం**




చౌటుప్పల్,నవంబర్23(నిజం చెపుతాం)కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా కార్మికుల నిరసనను పెడచెవిన పెట్టి విడుదల చేసిన నాలుగు లేబర్ కోడ్ లను అమలు నోటిఫికేషన్ ను ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా కోశాధికారి ఎండి పాషా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీలోని కొండూరు రోడ్డు చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ ల రద్దును ఉపసంహరించుకోవాలని నిరసన వ్యక్తం చేస్తూ నోటిఫికేషన్ జీవో పత్రాలను కార్మికుల సమక్షంలో దగ్ధం చేశారు.దేశ స్వతంత్రానికి పూర్వం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కార్పొరేట్ యాజమాన్యాలకు మేలు చేసి నాలుగు లేబర్ కోడ్లను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వస్తుందని,వాటి అమలు కోసం నోటిఫికేషన్ విడుదల చేసిందని ప్రభుత్వం వెంటనే ఈ నోటిఫికేషన్ ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కార్పొరేట్ ప్రయోజనాల కోసం కార్మికుల శ్రమ గంటలకు పెంచుతూ,యూనియన్లు ఏర్పాటు చేసుకొని హక్కు,సమ్మె చేసే హక్కును ప్రశ్నార్థకం చేస్తూ ఇలా అనేక అంశాలను యాజమానులకు అనుకూలంగా పొందుపరిచి కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే విధంగా లేబర్ కోడ్ లను తీసుకొస్తున్నారని,కార్మికులకు నష్టం చేసే విధంగా ఉన్నాయని వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో లేబర్ కోడ్ ల రద్దుకై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చీమకండ్ల శ్రీరాములు,సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బత్తుల దాసు,సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కలకుంట్ల శివకుమార్,నాయకులు గజ్జల రాజు,బాతరాజు రమేష్,చెరుకు అశోక్,పస్తం ఎల్లప్ప,పుర్రు రాములు,ఊదరి గాలయ్య,కొండపల్లి చిన్న రాములు,జానీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే హామీతో ఉపసంహరించుకున్న బీజేపీ రిలే నిరాహార దీక్ష



ఆలేరు నవంబర్ 23 (నిజం చెపుతాం) ఆలేరు మండల పరిధిలోని గుండ్ల గూడెం రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో గుండ్ల గూడెం గేటు వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షను,ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హామీ ఇవ్వడంతో ఉపసంహరించుకున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి తెలిపారు.శనివారంతో ఈ దీక్ష విజయవంతంగా మూడవ రోజుకి చేరింది. సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ గుండ్ల గూడెం,శివలాల్ తండా,పటేల్ గూడెం,శ్రీనివాసపురం గ్రామాల ప్రజలు రైల్వే గేట్ కారణంగా ప్రతిరోజూ విద్య,వైద్యం,ఉద్యోగం వంటి అవసరాల కోసం ఆలేరు వచ్చేందుకు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రైల్వే అండర్‌పాస్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వకపోవడంతో పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో బీజేపీ మూడు రోజులపాటు రిలే నిరాహార దీక్షను చేపట్టి సమస్య పరిష్కారం కోరింది.దీక్షకు స్పందించిన స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఆరు నెలల్లో అండర్‌పాస్ బ్రిడ్జి పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చి,బీజేపీ నాయకులు దీక్షను ఉపసంహరించుకోవాలని కోరారు.అనంతరం ఆయన స్వయంగా నిమ్మరసం తాగించి దీక్షను విరమింప చేశారు.దీని నేపథ్యంలో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బోగ శ్రీనివాస్, వడ్డేమాన్ నరేందర్, ప్రధాన కార్యదర్శులు శేషత్వం, అమరేందర్, సుంకరి సృజన్, ఎలగల వెంకటేష్,కార్యదర్శులు బైరి మహేందర్, కట్ట అమరేందర్ రెడ్డి, వడ్డేపల్లి కిషన్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు అర్చన, బూత్ అధ్యక్షులు మైదం రాంప్రసాద్, గాదే వాసు, గడ్డం సందీప్, ఈసరపు శ్రీనివాస్, కొరుటూరి మధు, పసుపు నూరి, వీరేశం, పంపరి లక్ష్మీనారాయణ,నరసింహారెడ్డి, కళ్లెం రాజు, గిరిబోయిన పరుశరాములు, కాంద్రాజు శ్రీనివాస్, శ్రీ రోజు, శ్రీకాంత్, వెంటిక నవీన్, వినోద్, కొత్తపెల్లి శివ, కళ్లెపు మధు, మరియు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్వజన్మలో చేసుకున్న పుణ్యమే ఈ జన్మలో అయ్యప్ప మాలదారణ





చౌటుప్పల్,నవంబర్23 (నిజం చెపుతాం):శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం చౌటుప్పల్ లో 23/11/2025 అదివారం రోజు మాలాధారణ వేసుకున్న అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాదం వితరనస్వర్గీయ పోలిశెట్టి చంద్రశేఖర్ గుప్తా జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని రమాదేవి,కూతురు రమ్య అన్నప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అయ్యప్ప మాలాధారణ అనేది మనం పూర్వ జన్మలో చేసుకున్న ఫలితమె మాలదరణ చేసిన అయ్యప్ప భక్తులు మండల రోజులు దీక్షలు చేసి,నియమ నిష్ఠతో ఉండి,కేరళలో వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవం హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామిని దర్శనం చేసుకుని మాల విసర్జన చేసిన తర్వాత అయ్యప్ప మాలలో ఎలా ఉన్నారో అలానే ఉండి,చెడు వ్యసనాలు వదిలిపెట్టాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురు స్వామి,వ్యవస్థాపక అధ్యక్షులు బోబ్బిళ్ళ మురళి గురుస్వామి,ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి,గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, కంచరకుంట్ల వెంకటరెడ్డి, ఉప్పు ఆంజినేయులు,సుక్క సుదర్శన్,మలిగె శ్రీను,ఉష్కాగుల నాగరాజు,గోశిక రాజేందర్,బొడిగె బాలకృష్ణ,తిరందాస్ జగన్నాథం,కిలారు రమణ,కుంటల శశికాంత్,పాశం కృష్ణ,బోరేం శ్రవణ్ కుమార్ రెడ్డి,కేతరాజు మహేష్,కొండమడుగు శ్రావణ్,పెంబర్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు లో శివాజీ మహారాజ్ విగ్రహ స్థాపనకు శంకుస్థాపన



ఆలేరు నవంబర్ 23 (నిజం చెపుతాం హిందూ హృదయ సమ్రాట్ శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆలేరు పట్టణంలో ప్రతిష్టించేందుకు స్థానిక రైల్వే గేట్ సమీపంలో శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి,జెండా ఎగరవేసి,ధార్మిక నినాదాలు చేశారు.ఈ సందర్భంగా అయిలి సందీప్ గారు మాట్లాడుతూ ఈ ధార్మిక కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క హిందూ బంధువులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ త్వరలో జరిగే చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆలేరు పట్టణ ప్రజలందరికీ,నాయకులందరికీ పాల్గొనాలని పార్టీలు,వర్గాలు,భేదాలు ఏవి ఉన్నా పక్కనబెట్టి ప్రతి హిందూ ముద్దుబిడ్డ ఈ పవిత్ర కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలి అని తెలిపారు.

## శ్రీ బాలాజీ రామకృష్ణ ఆలయంలో అయ్యప్ప స్వాములకు నిత్య అన్న ప్రసాద కార్యక్రమం





చౌటుప్పల్,నవంబర్23 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వామి నిత్య అన్న సంతర్పణ కార్యక్రమములో బాగంగా అయ్యప్ప స్వామి మలాదరులకు అన్నదానం కార్యక్రమము నిర్వహించడం జరుగుతుంది.ఆదివారం రోజు అనగా 23-11-2025. 14వ.రోజు సందర్భంగాఅన్న సంతర్పణ కార్యక్రమాన్ని బొబ్బ వీరారెడ్డి-విజిత,బెల్లంకొండ బాలమణి-బిక్షం,బెల్లంకొండ మనోహర్-యశస్విని దంపతులు నిర్వహించారు.అయ్యప్ప స్వామి మాలదారులకుఅన్న సంతర్పణ కార్యక్రమము నిర్వహించడం వారి పూర్వ జన్మ సుకృతం అని వారి అదృష్టంగా భావించారు.వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలని,అయురూ ఆరోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు మరియు శివదీక్ష మాలదారులు కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో అన్న సంతర్పణ నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ గౌడ్,సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్,కళ్ళెం నాగరాజు గౌడ్,వరగంటి వెంకటేష్ గౌడ్,మారగోని గణేష్ గౌడ్,స్వాములు పోల్దాస్ రాజు,చెరుకు రాము,దాసరి మురళిస్వామి,చెవగొని గణేష్,మార్గం శేఖర్,బందారాపు శివగౌడ్, ఉష్కాగుల శ్రీశైలం,అందొజు సన్నిధ్ చారి,బోడిగే భానుగౌడ్,చెరుకు చైతన్య,చందు గౌడ్,తోర్పునూరి సాయి,సాయిలు గౌడ్,శివ ప్రసాద్ గౌడ్,కల్యాణ్ స్వామి మరియు ఆలయం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి, ఆలయం కమిటి మెంబెర్స్ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిసర రియల్ ఎస్టేట్స్ వ్యాపారులు,పారిశ్రామిక వేత్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ముత్తిరెడ్డి గూడెం రైల్వే అండర్ బ్రిడ్జి సాధించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**- సీఎం రేవంత్ రెడ్డి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాళాభిషేకం**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: నవంబర్ 23(నిజం చెపుతాం)భువనగిరి మండల కేంద్రం నుండి ముత్తిరెడ్డి గూడెం వెల్ల మాసుకుంట వద్ద ఉన్న రైల్వే గేట్ ప్రతీ అద్ద గంటకు రైలు వస్తూపోతు ఉండడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గంగసానిపల్లి,ముత్తిరెడ్డి గూడెం,యాదగిరిగుట్టకు వెళ్లే ప్రయానికులకు పెద్ద సమస్యగా మారింది,ఇట్టి సమస్యను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ద్రుష్టికి తీసుకువెళ్లడంతో తక్షణమే స్పందించి పార్లమెంట్ సమావేశాల్లో ఇట్టి విషయంపై చర్చించి రైల్వే అండర్ బ్రిడ్జిని మంజూరు చేయించడం జరిగింది. ఈ సందర్బంగా పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిల చిత్ర పటానికి పాళాభిషేకం చేశారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడిగా సుధీర్ కుమార్



ఆలేరు నవంబర్ 23 (నిజం చెపుతాం) జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్.హెచ్.ఆర్.సి) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ అధ్యక్షులు ముక్కేర్ల బిక్షపతి అధ్యక్షతన ఆలేరులో జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరై మానవ హక్కుల రక్షణ,సంస్థ కార్యాచరణ భవిష్యత్ కార్యక్రమాల రూపరేఖలను వివరించారు.కార్యక్రమంలో గంగాధరి సుధీర్ కుమార్‌ను యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకుని,రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ భద్రయ్య నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ ప్రజల మౌలిక హక్కుల పరిరక్షణ,సామాజిక న్యాయం,బలహీన వర్గాల హక్కుల రక్షణ కోసం నిస్వార్థంగా సేవలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి లక్ష్మణ్,స్టేట్ సోషల్ మీడియా సభ్యులు దిలీప్,విక్రమ్ గౌడ్,కురిమేటి రాజకుమార్,రవికుమార్,సాగర్,శేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఆటల్లో రాణించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి



**- ర్యాంకుల కోసం తాపత్రయపడే తల్లిదండ్రుల ఆలోచన విధానం మారాలి**
**- ప్రతి విద్యార్థికి చదువుతోపాటు,శారీరక మానసిక ధృఢత్వం చాలా ముఖ్యం**
**- రాష్ట్ర స్థాయి ఖోఖో క్రీడల ప్రారంభోత్సవం**
**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**

చౌటుప్పల్,నవంబర్23(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాలల క్రీడా సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 69వ పాఠశాల క్రీడా సమాఖ్య రాష్ట్ర స్థాయి ఖోఖో క్రీడలను ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డితో కలిసి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల ఖోఖో క్రీడాకారులతో గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ..ప్రస్తుత సమాజంలో విద్యార్థుల తల్లిదండ్రులు ర్యాంకుల వేటలో పిల్లలపై విపరీతమైన మానసిక ఒత్తిడి తీసుకొస్తున్నారని క్రీడల విషయంలో ఆ ప్రోత్సాహం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తల్లిదండ్రుల ఆలోచన విధానం మారాలని,ర్యాంకుల కోసమే కాకుండా క్రీడల్లో రాణించే విధంగా తమ పిల్లల్ని ప్రోత్సహించాలని సూచించారు.వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు ఆటలు ఆడాలని తద్వారా శారీరకంగా, మానసికంగా ధృఢంగా తయారవుతారని అన్నారు.తద్వారా అనారోగ్యానికి గురికాకుండా మనల్ని మనమే కాపాడుకోవచ్చని తెలిపారు.ఖోఖో క్రీడల్లో పాల్గొనే ప్రతి ఒక్క క్రీడాకారునికి అభినందనలు తెలిపారు.పంతంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాత్రిపూట క్రీడల నిర్వహణకు విద్యుత్ దీపాల అవసరం ఉన్నాయని గౌరవ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా అధికారి కే.సత్యనారాయణ, మండల విద్యాధికారి గురువా రావు,ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్ పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,నాయకులు మోగుదాల రమేష్ గౌడ్,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.సత్యనారాయణ,పంతంగి మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం, గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు,యువకులు,తదితర నాయకులు పాల్గొన్నారు.

**ఇందిరమ్మ చీరల పంపిణీలో..**

చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లక్కారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం మధ్యాహ్నం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ నాయకులు,మరియు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## మహబూబాబాద్ జిల్లాకు నూతన ఎస్పి

**- బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ డా. శభరీష్ ఐపీఎస్**




మహబూబాబాద్, 23, నవంబర్, క్రైం రిపోర్టర్(నిజం న్యూస్)జిల్లాకు నూతనంగా వచ్చిన ఎస్పీ డాక్టర్ శభరీష్ ఆదివారం రోజు బాధ్యతలు స్వీకరించారు మహబూబాబాద్ జిల్లాకు నూతనంగా వచ్చిన ఎస్పీ డాక్టర్ శభరీష్ ఈరోజు ఉదయం బాధ్యతలు స్వీకరించారు ములుగు ఎస్పీ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయనను మహబూబాబాద్ జిల్లా ఎస్పీగా నియమిస్తూ రాష్ట్ర ప్ర భుత్వం ఉత్తర్వులు జారీ చేయగా, ఈ క్రమంలో ఎస్పీగా బాధ్యతలు స్వీకరించడానికి వచ్చిన ఆయనను ములుగు ఎస్పీ గా బదిలీపై వెళ్తున్న ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు జిల్లా ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించి జిల్లా పరిధి అధికారులతో మాట్లాడినారు అనంతరం కురవి భద్రకాళి సమేత విరభద్రస్వామి వారి దర్శించుకున్నారు.

# మనుషుల మధ్య మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపి ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు నక్క సైదులు ఆరోపణ



గార్ల, నవంబర్ 23, నిజం న్యూస్:- సాంస్కృతిక రంగంలో వర్గ పోరాటాలు నిర్వహించాలని ప్రజానాట్యమండల జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క సైదులు కళాకారులకు పిలుపునిచ్చారు. ఆదివారం నాడు గార్ల మండల కేంద్రంలో ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సమావేశం చింత ఎల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సైదులు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో అధికారులు ఉన్న బిజెపి ప్రభుత్వం మనుషుల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతూ కులం లింగ నిర్ధారణ పేరుతో ప్రజలను పోరాటాల్లోకి రాకుండా చీల్చుతున్నారని గుర్తు చేశారు. ఏ తరుణంలో ప్రజానాట్యమండలి కళాకారులు తమ ఆట పాటల ద్వారా ప్రజల్లో వర్గం రావాలని కళాకారులకు తీవ్రమైన కృషి చేయాలని సైదులు అన్నారు. పాలకవర్గాల ప్రస్తుతం జరగబోతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో వామపక్ష భావజాలం గలిగిన వారినే గెలిపించాలని నక్కా సైదులు ప్రజలను కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు, సీనియర్ కళాకారుడు అలవాల రామకృష్ణ, కళాకారులు పవన్ కుమార్, యుగంధర్, కృష్ణ సాయి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు సిఐ పర్యవేక్షణలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్



నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో) ప్రత్తిపాడు: దేశంలో జరుగుతున్న ఉగ్రదాడులు, మావోయిస్టు కార్యకలాపాల నేపథ్యంలో,కాకినాడ జిల్లా ఎస్పి బిందు మాధవ్ ఉత్తర్వుల మేరకు ప్రత్తిపాడు సిఐ సూర్య అప్పారావు పర్యవేక్షణలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ను ప్రత్తిపాడు సర్కిల్ పరిధిలోని ఏలేశ్వరం మండలం,దిబ్బలపాలెం పరిసర ప్రాంతాలలో పోలీసులు చేపట్టారు. ఈ తనిఖీలలో భాగంగా ప్రత్తిపాడు ఎస్.ఐ లక్ష్మీకాంతం, అన్నవరం ఎస్.ఐ శ్రీహరి బాబు, ప్రసాద్, ఏలేశ్వరం ఎస్.ఐ రామ లింగేశ్వరరావు మరియు సిబ్బంది ఆధ్వర్యంలో సరియైన పత్రములు లేని 45 మోటార్ బైక్ లు స్వాధీన%శీ% చేసుకొన్నారు. కొత్త ప్రాంతాల నుండి వచ్చి నివాసము ఉంటున్న వారి పైన, అసాంఘిక మరియు అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపైన ప్రత్యేక దృష్టిని పోలీసులు సారించారు. స్థానిక యువతకు హెల్మెట్స్ వాడకం వినియోగంపై మరియు డ్రైవింగ్ లైసెన్సులు, మోటార్ వాహనాల చట్టం పై యువతకు అవగాహన కల్పించారు.ప్రజల భద్రత పట్ల జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తీసుకున్న చర్యలను స్థానిక ప్రజలు అభినందించారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి

**- "మెగా జాబ్ మేళా" ను ప్రారంభించిన అనపర్తి ఎమ్మెల్యే...**



నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో) అనపర్తి:నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే ద్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణరెడ్డి అన్నారు.అనపర్తి శ్రీ రామారెడ్డి జెడ్పి బాయ్స్ హైస్కూల్ లో ఆదివారం "మెగా జాబ్ మేళా"ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గంలో వికాస ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ని నిర్వహించుకోవడం జరిగిందని,ముఖ్యంగా దాదాపుగా 35 కంపెనీలు ఆదివారం మెగా జాబ్ మేళాలో పాల్గొనడం జరుగుతొందని పేర్కొన్నారు. సుమారుగా 1500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ఈ మెగా జాబ్ మేళాను గౌరవ తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ శ్రీమతి కీర్తి చేకూరి వారి ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లాలో మొట్టమొదటిగా అనపర్తి నియోజకవర్గం నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. గత వారం రోజులుగా వికాస ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రచారం చేశారని,పెద్ద ఎత్తున నిరుద్యోగ యువత కూడా హాజరు కావడం జరిగిందని, ఎవరికైతే అర్హతలు వున్నాయో వారందరికి పారదర్శకంగా నియామక ప్రక్రియ జరుగుతుందన్నారు.ముఖ్యంగా చంద్రబాబు నాయుడు గానీ,నారా లోకేష్ గాని ,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గాని ఈ రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ యువతకు అవకాశం కల్పిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారొ, దానిలో భాగంగానే ఆదివారం ఈ కార్యక్రమం చేపట్టి తద్వారా నిరుద్యోగ యువతకి అవకాశాలు కల్పించబడుతున్నాయని అన్నారు.మరో పక్క మెగా డీఎస్సీ నిర్వహిస్తూ పెద్ద ఎత్తున ఉపాధ్యాయ నియామకాలు చేపట్టడం జరిగిందని, అదేవిధంగా రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమలను ఆహ్వానించి, ఆ పెట్టుబడుల ద్వారా పరిశ్రమలను ఇక్కడ ఏర్పాటు అయినట్లు అయితే నిరుద్యోగ యువతకి ఉపాధి అవకాశాలు కల్పించబడతాయనే లక్ష్యంతో ఇవాళ ఉమ్మడి ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. అభివృద్ధి,సంక్షేమం రెండు కనులుగా సమాంతరంగా తీసుకెళ్తూ,యువతకి ఉపాధి అవకాశాలు కల్పించాలని, తద్వారా పెద్ద ఎత్తున ఈ రాష్ట్రానికి ఆర్థికంగా స్వలంబన చేకూరాలని కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తూ ముందడుగు వేస్తోందని ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు.ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు,కార్యకర్తలు,తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# కాకినాడ అపార్ట్మెంట్స్ కార్డెన్ అండ్ సెర్చి ఆపరేషన్





- ఎస్పి బిందు మాధవ్, ఏ ఎస్ పి దేవరాజ్ పటేల్ పర్యవేక్షణలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్.కాకినాడ, నవంబర్ 23 (నిజం ప్రతినిధి):దేశంలో జరుగుతున్న ఉగ్రవాదుల దాడులు మావోయిస్టులు కార్యకలాపాల నేపథ్యంలో ఎస్పీ బిందు మాధవ్, ఏ ఎస్ పి దేవరాజ్ పటేల్ పర్యవేక్షణలో కార్డ్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ఆదివారం ఉదయం నాలుగు గంటల నుంచి నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా తనిఖీ చేయగా రికార్డులు ప్రదర్శించలేని 20 బైకులు/వాహనాలు (నెంబర్లు లేని వాహనాలు సహా) సీజ్ చేయడమైనది.అపార్ట్మెంట్స్‌లో నివసిస్తున్న ప్రజలకు నేరాల నివారణ, దొంగతనాలు, రోడ్ యాక్సిడెంట్లు, క్రైమ్ ఎగనిస్ట్ ఉమెన్, డ్రగ్స్, వంటి అంశాలపై అవగాహన కల్పించడమైనది.కొత్తగా అద్దెకు వచ్చే వ్యక్తుల ఐడెంటిటీ ప్రూఫ్, పూర్తి అడ్రస్ ధృవీకరించిన తర్వాత మాత్రమే అద్దె ఇవ్వాలని సూచించడమైనది.ఎవరైనా మద్యం సేవించి అల్లరి చేస్తే, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే లేదా ఏవైనా అవాంఛనీయ ఘటనలు గమనించిన యెడల వెంటనే పోలీస్ స్టేషన్‌కు లేదా 112 నంబర్‌కు సమాచారమివ్వమని అవగాహన కల్పించడమైనది.ఈ కార్యక్రమం ఎస్పీ బిందు మాధవ్, ఏ ఎస్ పి మనీష్ దేవరాజ్ పటేల్ పర్యవేక్షణలో సిఐలు సర్పవరం పోర్టు, ఎస్సైలు వన్ టౌన్ టూ టౌ న్ పోర్ట్ స్టాఫ్ కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ లో భాగస్తులయ్యారు భావిస్తులై కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ విజయవంతంగా కొనసాగించారు.ఆదివారం నిర్వహించిన కార్డెన్ సెర్చి కార్యక్రమం విజయవంతంగా పూర్తయినది. ప్రజలకు భద్రత, చట్ట-సమాధానం పట్ల అవగాహన కల్పించడమైనది.

# మాతాశిశు సంరక్షణ కేంద్రంను సందర్శించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత







**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 23 (నిజం చెపుతాం)**

మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఇక్కడ చాలా చక్కగా నిర్మించారు. కానీ సిబ్బంది కొరత ఉంది. సిబ్బందిని పెంచటంపై ప్రభుత్వం శ్రద్ధ పెట్టాలి.ఈ హాస్పిటల్ టౌన్ కు దూరంగా ఉంది. అందువల్ల టెస్ట్ ల కోసం ఇబ్బంది పడాల్సి వస్తుంది.రేడియాలజీ డిపార్ట్ మెంట్ లో పర్మినెంట్ స్టాఫ్ లేదు.టెస్ట్ లకు ప్రజలు ఇబ్బంది పడవద్దంటే రేడియాలజీ డిపార్ట్ మెంట్ పై ఫోకస్ పెట్టాలి.హాస్పిటల్ లో గైనకాలజీ డాక్టర్ల సంఖ్య తక్కువగా ఉంది.వాళ్లు చాలా కష్టపడుతున్నప్పటికీ అందరికీ సేవలు అందించలేని పరిస్థితి. గైనకాలజీ డాక్టర్ల సంఖ్య పెంచటం పై ప్రభుత్వం దృష్టి పెట్టాలి.అదే విధంగా అన్ని హాస్పిటల్స్ ఉన్నట్లుగానే ఇక్కడ సమస్యలు ఉన్నాయి.శానిటేషన్, కేర్ టేకర్స్, సెక్యురిటీ సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు ఇవ్వటం లేదు. మెయింటెన్స్ కు డబ్బులు ఇవ్వటం లేదు. మందులు లేని పరిస్థితి ఉంది. ఈ సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేస్తున్నా.వనపర్తి లో రెండు రోజుల పాటు పర్యటిస్తాం.మండల స్థాయిలో ఉన్న సమస్యలను కూడా తెలుసుకుంటాం. ఆరోగ్య తెలంగాణ కావాలంటే ఆరోగ్య తెలంగాణ ఉండాలి. హాస్పిటల్స్ లో అన్ని సౌకర్యాలు ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి.

# వాతావరణ కాలుష్యంతో శ్వాస కోశ వ్యాధులు



కాకినాడ, నవంబర్ 23 (నిజం ప్రతినిధి): స్థానిక బోర్డు క్లబ్ ఉ ద్యానవనంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం డా. ఎం. రాఘవేంద్రరావు మాట్లాడుతూ ఆధునిక జీవన శైలిలో మార్పులు, వాతావరణ కాలుష్యం, రోగ నిరోధక శక్తి తగ్గడం, ప్రకృతిలో రుతువులు దెబ్బ తినడం తదితర కారణాలతో శ్వాసకోశ వ్యాధులు ప్రబలుతున్నాయని ప్రముఖ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ ఎం. రాఘవేంద్రరావు పేర్కొన్నారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దీర్ఘకాలికంగా సైనస్, జలుబు, తరచూ ముక్కు దిబ్బడ, గొంతు నొప్పి, తుమ్ములు, శాసనాళాల్లో కపం ఎలర్జీలుగా మారతాయన్నారు. ఈ వైరస్ వ్యాధులు చిన్నపిల్లలు, వృద్ధులలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండటంతో త్వరగా చేరి వేధిస్తాయన్నారు .చలిగాలిలో తిరగరాదని, శీతల పానీయాలు, శీతల పదార్థాలు తీసుకోరాదని డాక్టర్ రాఘవేంద్రరావు తెలిపారు. వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, ప్రసాద్ నాయుడు ,సూర్యనారాయణ, శ్రీ వాణి ,చింతపల్లి సుబ్బారావు, యనమల రామం, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, పి. ధర్మచంద్ర రాజు, రేలంగి భాపిరాజు, పి పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సిసి దినోత్సవం

**- నేషనల్ క్యాడేట్ కార్ప్స్ 78వ వారోత్సవాలు**



కాకినాడ, నవంబర్ 23 (నిజం ప్రతినిధి): ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో కమాండెంట్ మాట్లాడుతూ మనం ఎన్ సి సి దినోత్సవం కోసం సమావేశమవుతున్నందున, మన క్యాలెండర్‌లో ఒక ముఖ్య లక్షణంగా మాత్రమే కాకుండా, మన దేశంలోని యువతలో క్రమశిక్షణ, నాయకత్వం మరియు సేవను ప్రేరేపించడానికి నేషనల్ క్యాడెట్ కార్ప్స్ యొక్క సజీవ స్ఫూర్తి మరియు దార్శనికతను జరుపుకుంటున్నాము.నేషనల్ క్యాడెట్ కార్ప్స్ ఐక్యత, పౌర కర్తవ్యం మరియు దేశభక్తికి ప్రతీకగా నిలుస్తుంది. కాకినాడ గ్రూప్‌లో, మా క్యాడెట్‌లు ఈ ఆదర్శాలను నిరంతరం సమర్థిస్తూ, జాతీయ శిబిరాలు, సామాజిక కార్యక్రమాలు మరియు సమాజ సేవ వంటి అన్ని రంగాలలో అసాధారణమైన అంకితభావాన్ని ప్రదర్శిస్తున్నారు. స్వీయ సేవ పట్ల మా నిబద్ధత అచంచలంగా ఉంది, గ్రీన్ డ్రైవ్‌లు, స్వచ్ఛ భారత్ ప్రచారాలు, విపత్తు సంసిద్ధత మరియు మన ప్రతిష్టాత్మకమైన తీరప్రాంత రక్షణలో మా చురుకైన భాగస్వామ్యం ద్వారా ఇది రుజువు అవుతుంది.ఈ సంవత్సరం, కాకినాడ గ్రూప్ తన వారసత్వానికి కొత్త అధ్యాయాన్ని జోడించింది. విజయవాడలో మేము అఖిల భారత స్థాయి ఐడియా మరియు ఇన్నోవేషన్ పోటీని సగర్వంగా నిర్వహించాము. ఈ కార్యక్రమం అద్భుతమైన విజయాన్ని సాధించింది, దేశవ్యాప్తంగా పాల్గొనడం మరియు దాని సృజనాత్మకత మరియు సహకార స్ఫూర్తికి అన్ని వర్గాల నుండి ప్రశంసలు పొందడం జరిగింది. మా యువ క్యాడెట్లు దార్శనికత మరియు ఆవిష్కరణలతో ముందుండటం చూడటం హృదయపూర్వకంగా ఉంది మరియు అందుకున్న ప్రశంసలు వారి కృషి మరియు ప్రతిభకు నిదర్శనం.మీ యూనిఫామ్‌ను గర్వంగా ధరించండి, క్రమశిక్షణ మరియు సమగ్రత యొక్క అత్యున్నత ప్రమాణాలను నిలబెట్టండి మరియు గుర్తుంచుకోండి - మీరు ఈ రోజు చేసే ప్రతి ప్రయత్నం మీ స్వంత భవిష్యత్తును మాత్రమే కాకుండా, మన గొప్ప దేశం యొక్క భవిష్యత్తును కూడా రూపొందిస్తుంది.ఈ ఎన్ సి సి దినోత్సవం నాడు, బలమైన, మరింత స్థితిస్థాపకత కలిగిన మరియు కరుణామయ భారతదేశాన్ని నిర్మించాలనే మన సంకల్పాన్ని పునరుద్ఘాటిద్దాం.

# భావి భారత పౌరుల్ని తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయులకే ఉంది

**- ఎస్టీయూ విద్యా భవన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బండారు**

నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో) కొత్తపేట:భావి భారత పౌరుల్ని తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయులకే ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆలమూరులో నూతనంగా నిర్మించిన ఎస్టీయూ విద్యా భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ సమాజానికి దిక్సూచి, సమాజానికి మార్గదర్శకులు ఉపాధ్యాయులే అన్నారు.ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉంటే వారిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు ఆదర్శవంతులుగా తయారవుతారని, తద్వారా మంచి సమాజం నిర్మితమవుతుందన్నారు. 2019కి ముందు ఎస్టీయూ వారు తనను కలసి భవన నిర్మాణం కోసం స్థలం ఇవ్వాలని కోరారని అప్పట్లో స్థలం మంజూరు చేసి రూ.5లక్షల గ్రాంట్ కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. అయితే ప్రభుత్వం మారడంతో ఆ గ్రాంట్ బుట్టదాఖలా అయిందన్నారు. మరలా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్టీయూ వారు కలిశారని స్థలాన్ని అద్భుతమైన భవనంగా మలిచిన ఎస్టీయూ వారిని అభినందిస్తున్నట్లు తెలిపారు. భవన నిర్మాణానికి రూ. 1లక్ష విరాళం ఇచ్చిన ఆలమూరు శ్రీమంతుడు వంటిపల్లి పాపారావును ఎమ్మెల్యే అభినందించారు. అలాగే రూ. 3లక్షల ప్రభుత్వ గ్రాంటు మంజూరుకు కృషి చేస్తానన్నారు. బ్రాహ్మణ సంఘం నాయకులు సైతం భవన నిర్మాణానికి స్థలం మంజూరు కోరారని, ఇప్పుడే గ్రామ పెద్దలతోనూ, అధికారులతోనూ ఆ అంశంపై మాట్లాడటం జరిగిందన్నారు. ఎస్టీయూ జిల్లా సబ్ కమిటీ కన్వీనర్ మాదే రాజగోపాల్ పదవీ విరమణ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆర్ఎంపీ డాక్టర్లు నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# జనసేన పార్టీ కార్యకర్త కుటుంబానికి ఐదు లక్షల చెక్ అందజేసిన జనసేన నేత నాగబాబు

తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.నవంబర్ 23..నిజం చెపుతాం న్యూస్. బిక్కవోలు మండలం కొంకుదురు గ్రామానికి చెందిన జనసేన క్రియశీల సభ్యుడు బందుల సుబ్బారావు కొన్నాళ్ల క్రితం ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆయన కుటుంబానికి అండగా జనసేన పార్టీ ఐదు లక్షల రూపాయల చెక్కును జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు ఆదివారం క్రియాశీల వాలంటీర్, బిక్కవోలు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ఇందల వీరబాబు సమక్షంలో సుబ్బారావు కుటుంబానికి అందజేసారు.ఈ సందర్భంగా సుబ్బారావు కుటుంబ సభ్యులు జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి నియోజకవర్గ ఇన్చార్జ్ మర్రేడ్డి




శ్రీనివాసరావుకి, సమన్వయకర్త రావాడ నాగుకి క్రియాశీల వాలంటీర్ ఇందల వీరబాబుకి ధన్యవాదములు తెలియజేసారు.

# పేదలకు వైద్య విద్య దూరం-ప్రజల ఆగ్రహానికి నిదర్శనం కోటి సంతకాలు

### - బిక్కవోలు మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి )

బిక్కవోలు నవంబర్ 23 (నిజం చెపుతాం న్యూస్) పేద విద్యార్థులకు చంద్రబాబు ప్రభుత్వం వైద్య విద్యను దూరం చేస్తుందని బిక్కవోలు మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి) దుయ్యబట్టారు.శనివారం పందలపాక గ్రామ పొలాల్లో నిర్వహించిన కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా ప్రజల నుంచి సంతకాలు సేకరిస్తూ ఆయన మాట్లాడారు.పేద విద్యార్థులకు అందుబాటులో ఉ ండేలా వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలలు స్థాపించగా,ప్రస్తుత టిడిపి ప్రభుత్వం అవన్ని నిర్వీర్యం చేసే దిశగా అడుగులు వేస్తోందని బుజ్జి ఆగ్రహం వ్యక్తం చేశారు.వైద్య విద్యను కొన్ని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి వ్యాపారంగా మార్చే కుట్రకు ప్రజలు భగ్గుమంటూ వ్యతిరేకిస్తున్నారని



స్పష్టం చేశారు.అనపర్తి నియోజకవర్గంలో కోటి సంతకాల కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా, భారీ స్థాయిలో స్పందించడం ప్రజల్లో ఉన్న అసంతృప్తికి నిదర్శనమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సత్తి హరిప్రసాద్ రెడ్డి, పడాల వీర్రాఘవరెడ్డి, కర్రి ఇస్రారెడ్డి, బొడ్డు ముత్యాలరావు, వంక శ్రీను, పాలచర్ల అబ్బు,రొంగల వెంకటేశ్వరరావు,గండివాసు తదితరులు పాల్గొన్నారు.

# జిజి హెచ్లో జెరియాట్రిక్స్ ఔట్‌పేషెంట్ విభాగం ప్రారంభం

### - కాకినాడ జి జి హెచ్ లో జెరియాట్రిక్స్( వృధాప్య) ఓ పి ప్రారంభం -రిటైర్డ్ ప్రొఫెసర్లచే ప్రత్యేక సేవలు.

కాకినాడ, నవంబర్ 23 (నిజం ప్రతినిధి):కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రిటైర్డ్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా. ఎం బి ఆర్ శర్మ గారి చేతులమీదుగా జెరియాట్రిక్స్ ఔట్‌పేషెంట్ విభాగం ఆదివారం ప్రారంభమైంది. మొదటి రోజున మొత్తం 53 మంది వృద్ధ రోగులు సేవలు పొందగా, అందులో 38 మంది పురుషులు, 15 మంది మహిళలు ఉన్నారు.వృద్ధులకు అవసరమైన పరీక్షలను తక్షణమే నిర్వహించి,మందులను ఫార్మసీ ద్వారా వెంటనే అందించడం జరిగింది.జనరల్ మెడిసిన్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్లైనడా. ఎం.బి.ఆర్. శర్మ,డా. సి.ఎస్.ఎస్. శర్మ,డా. ఎస్ వి రమణ మూర్తి,ప్రత్యేకంగా హాజరై జెరియాట్రిక్ సేవలను అందించారు.వృద్ధుల వైద్య సేవలకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ఈముగ్గురు రిటైర్డ్ ప్రొఫెసర్లను కాకినాడ జి జి హెచ్ సూపరింటెండెంట్ డా. లావణ్య కుమారి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్ఎంసి



ప్రిన్సిపల్ డా. విష్ణువర్ధన్ ధన్యవాదాలు తెలిపారుఇందులో భాగంగా డిప్యూటీ కలెక్టర్ అండ్ అడ్మినిస్ట్రేటర్ శ్రీధర్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా .శ్రీనివాసన్,సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డా. కోమాల జనరల్ మెడిసిన్ హెచ్ ఓ డి డా.యశోదమ్మ, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 2 ఫ్లోరెన్స్ ఏపీ ఎన్జీవోస్ కార్యదర్శి పాలపర్తి మూర్తి బాబు, సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ అధ్యక్షులు రాజు, కార్యదర్శి అడబాల రత్న ప్రసాద్ ఎన్జీవో జిల్లా మాజీ అధ్యక్షులు రామారాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాగిన భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి మహోత్సవాలు

అనపర్తి నవంబర్ 23 (నిజం చెపుతాం న్యూస్) తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పేరా రామచంద్రపురం గ్రామంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జన్మదిన శతజయంతి ఉత్సవాలు గొప్ప అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు తమలంపూడి కృష్ణారెడ్డి మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు స్థానిక భక్తులు, గ్రామస్తులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఉదయం ప్రత్యేక పూజలు, భజనలతో ప్రారంభమైన శతజయంతి ఉత్సవాలు రోజంతా ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగాయి. భగవాన్ బోధించిన "సేవే పరమ ధర్మం" అనే సందేశాన్ని ప్రతిబింబిస్తూ అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, దర్శనార్థం వచ్చిన భక్తులందరికీ అన్నప్రసాదం అందించారు.సత్య సాయి బాబా విలువలు, బోధనలు సమాజానికి నిత్యప్రేరణగా నిలుస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి, ఐక్యత కోసం ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కీలకమని



అన్నారు.శతజయంతి మహోత్సవాలను విజయవంతం చేసిన తమలంపూడి కృష్ణారెడ్డి, సేవా దళం, యువక సంఘం సభ్యులను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.ఆధ్యాత్మిక సందేశాలతో నిండిన ఈ శతజయంతి వేడుకలు భక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి.

# అగ్ని ప్రమాద కుటుంబానికి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అండ


ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (కె. గంగవరం),నిజం చెపుతాం న్యూస్.. ఆదివారం ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లుతో పాటు సర్వం కోల్పోయిన ఒక కుటుంబానికి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించారు. వివరాల్లోకెళితే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కె గంగవరం మండలంలోని కోట గ్రామానికి చెందిన గంగుమళ్ల ధర్మయ్య గృహం అగ్నిప్రమాదంలో కాలిపోయింది. కట్టుబట్టలతో, నిలువ నీడలేని పరిస్థితి. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విచారం వ్యక్తం చేస్తూ తన తండ్రి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంకు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని సూచించారు. మంత్రి సుభాష్ ఆదేశాల మేరకు వాసంశెట్టి సత్యం ఆదివారం గంగుమళ్ల ధర్మయ్య కుటుంబానికి రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందించడంతోపాటు, నిత్యవసరాలు బియ్యం, కూరగాయలు, దుస్తులు అందించి ధైర్యం



చెప్పారు. ఆ కుటుంబానికి గృహ నిర్మాణ పథకం ద్వారా ఇల్లు మంజూరు చేయించి, నూతన గృహం నిర్మించుకునేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. కష్టంలో ఉన్న తమకు మానవత్వంతో ఆర్థికంగా సహాయం అందించిన మంత్రి సుభాష్ కు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి పార్టీ నాయకులు కంచుమర్తి బాబురావు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జీవి మాల్ ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే

జడ్చర్ల నవంబర్ 23, (నిజం చెపుతాం) జడ్చర్ల కేంద్రంలో పట్నం శంకర్ కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటుచేసిన జీవి మాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి. జబర్దస్త్ యాంకర్ నటి అనసూయ మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పత నరసింహులు వైస్ చైర్మన్ పాలాది సాధికార రామ్మోహన్ కౌన్సిలర్ రాజు కుమ్మరి తదితరులు పాల్గొన్నారు




# చౌటుప్పల్ మండల పరిధి గ్రామాల సర్పంచ్ అభ్యర్థుల రిజర్వేషన్ల ఖరారు





### - ఆర్డిఓ వి.శేఖర్ రెడ్డి

చౌటుప్పల్,నవంబర్23 (నిజం చెపుతాం): యాదద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ డివిజన్ మండలాలలోని వివిధ గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్ లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదలైన జీవో ప్రకారం చౌటుప్పల్ ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ వి.శేఖర్ రెడ్డి మరియు ఎంపీడీవో సందీప్ కుమార్ ల ఆధ్వర్యంలో రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ నిర్వహించారు.

**చౌటుప్పల్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచుల రిజర్వేషన్లు.**

1)ఎనగంటి తండా-ఎస్టీ(జనరల్). 2)దామెర-ఎస్సీ(జనరల్). 3)ధర్మోజి గూడెం-ఎస్సీ(జనరల్)4)కాట్రేవ్-ఎస్సీ(మహిళ)5)పంతంగి-ఎస్సీ(మహిళ). 6)కొయ్యలగూడెం-బీసీ(మహిళ). 7)పీపల్ పహాడ్-బీసీ(మహిళ). 8)డి.నాగారం-బిసి(మహిళ). 9)గుండ్లబావి-బిసి(జనరల్). 10) పెద్ద కొండూరు-బీసీ(మహిళ). 11)చిన్న కొండూరు-బిసి(జనరల్). 12)దండు మల్కాపురం-బీసీ (జనరల్)13)మందొల్ల గూడెం-బీసీ (జనరల్). 14)ఆరెగూడెం-జనరల్(మహిళ). 15)కైతపురం-(జనరల్). 16) ఎల్లగిరి-(జనరల్). 17)అల్లపురం-జనరల్(మహిళ)18)అంకిరెడ్డిగూడెం-(జనరల్). 19)చింతలగూడెం-(జనరల్). 20)ఎల్లంబావి-జనరల్(మహిళ). 21) జై కేసారం-జనరల్(మహిళ). 22)కుంట్లగూడెం-(జనరల్)23)మసీదుగూడెం-(జనరల్). 24) నేలపట్ల-జనరల్(మహిళ). 25)ఎస్ లింగోటం-(జనరల్). 26)తూప్రాన్ పేట-జనరల్ (మహిళ)లుగా నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో అధికారులు మరియు మండలంలోని వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు,సర్పంచ్ ఎన్నికలలో బరిలో నిలిచే ఆశావాహులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ పుట్టపర్తి సాయిబాబా శత జయంతి వేడుకలు





చౌటుప్పల్,నవంబర్23(నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని బస్టాండ్ వద్ద శ్రీ పుట్టపర్తి సాయిబాబా శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ పాల్గొని,శ్రీ పుట్టపర్తి సాయిబాబా చిత్రపటానికి పూలమాలవేసి శతజయంతి ఉత్సవాలు ప్రారంభించారు.అనంతరం బత్తుల శ్రీశైలం చేతుల మీదుగా భక్తులకు భక్తులకుఅన్న ప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి సాయిబాబా భక్తులు మంచికంటి భాస్కర్ గుప్తా,బిఎస్ఎన్ఎల్ మూర్తి,గజ్జల భాస్కర్,గుంటూరు ఆంజనేయ చారి,మధుసూదన్ రెడ్డి,మంచాల ఎల్లయ్య, శివమణి, బాలరాజ్, ఉప్పల కృష్ణ,డి.శ్రీదేవి,ఏ.వినోద,పుట్టపర్తి సాయిబాబా భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# బిసిలము ఇంకెన్ని రోజులు మొసపోదా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టు కోలేద

### - జెడ్పి మాజీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య



జడ్చర్ల నవంబర్ 23, (నిజం చెపుతాం)ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో బీసీ లకు 42/-రెజర్వేషన్ చేస్తామన్నప్పుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బీసీ సోదరులు రాష్ట్రవ్యాప్తంగా పాలాభిషేకం చేసి ఆకాశానికి ఎత్తుకున్న నాయకులు ఎక్కడ? కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీ మంత్రులు. ఎమ్మెల్యే లు నాయకులు. బిసి లను మోసం చేసి సర్పంచు ఎన్నికలలో 23/-శాతం రిజర్వేషన్ తో ఎన్నికలకు పోవడం జరిగింది బీసీ ల కోసం మంత్రులు గాని ఎమ్మెల్యే లు నాయకులు గాని మాట్లాడ్డం లేదు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసి లకు 42/-శాతం ఇవ్వకుండా మోసం చేయడం జరిగింది.ఇప్పటికైన బీసీ సోదరులు ఇప్పుడు 42/-శాతాన్ని సాదించుకోకుంటే మళ్ళీ బిసి లకు న్యాయం చేయలేము?లిఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మోసం మాటలు గురించి ఆలోచించండ్రి లిపోరాడి సాధించుకున్న హకులు మాత్రమే చరిత్రలో మనకు కనపడుచున్నవి

# అయ్యప్ప స్వామి మహా పడిపూజల పాల్గొన్న ఎమ్మెల్యే

జడ్చర్ల నవంబర్ 23, (నిజం చెపుతాం) జడ్చర్ల మున్సిపాలిటీ పద్మావతి కాలనీ ఎడ్ల వెంకటేష్ గౌడ్ ఇంట్లో జరిగిన అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, అనిరుధ్ కు ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి తీర్థ, ప్రసాదాలు అందించిన జడ్చర్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గధ స్వామి పెద్ది బాలకృష్ణ ఈ కార్యక్రమంలో శ్రీ రంగనాయక స్వామి దేవాలయం కమిటీ అధ్యక్షులు కాల్వ రాధికా రాంరెడ్డి, శబరిష సన్నిధానం గురుస్వామి దాచేపల్లి చంద్రయ్య,భాదేపల్లి అయ్యప్ప దేవాలయ సేవాసమితి కోశాధికారి దాచేపల్లి రాఘవేంద్ర గురుస్వామి,వెంకటేశ్వర వైన్స్ అధినేత ఎడ్ల వెంకటేష్ గౌడ్, స్టే ఇన్ హొటల్ అధినేత ఉదయ్ గౌడ్,గీతం స్కూల్ చైర్మన్ ఎడ్ల



జ్యోతి , ప్రిన్సిపల్ సుధా రాణి, కాటమ్ కిరణ్ గౌడ్ మరియు అయ్యప్ప స్వాములు ,పద్మావతి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# పోస్టర్ డిజైన్‌లో విశేష ప్రతిభ -విష్ణు వర్ధన్‌కు గవర్నర్ ప్రశంస

జడ్చర్ల నవంబర్ 23, (నిజం చెపుతాం)తెలంగాణ రాజ్‌భవన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న " %-%తెలంగాణ నార్త్ ఈస్ట్ కనెక్ట్ " కార్యక్రమం కోసం చేపట్టిన పోస్టర్ డిజైన్ పోటీలో బోయిన్ పల్లి గ్రామానికి చెందిన విష్ణు వర్ధన్ రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యాడు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన అనేక ఎంట్రీస్ పరిశీలనలో ఆయన రూపొందించిన పోస్టర్ అత్యుత్తమంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.దేశంలోని తెలంగాణ రాష్ట్రం మరియు ఉత్తర తూర్పు రాష్ట్రాల (నార్త్ ఈస్ట్ స్టేట్స్) మధ్యసాంస్కృతిక మార్పిడి, వ్యాపార అనుసంధానం, విద్య%-%ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలను బలోపేతం చేయడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని అధికారులు వివరించారు. ఈ భావాన్ని ఆకర్షణీయంగా, సందేశాత్మకంగా ప్రతిబింబించినందుకు విష్ణు వర్ధన్ డిజైన్‌కి గుర్తింపు లభించినట్లు చెప్పారు.తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో కొండాపూర్ ఐటెక్స్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ నార్త్ ఈస్ట్ కనెక్ట్" కార్యక్రమంలో, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా విష్ణు వర్ధన్ అప్లికేషన్ లెటర్ మరియు నగదు బహుమతి స్వీకరించాడు. ఈ కార్యక్రమంలో రాజ్‌భవన్ ఉన్నతాధికారులు, విజేతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విష్ణు వర్ధన్ మాట్లాడుతూ,"దేశంలోని రెండు ప్రాంతాలను కలిపే అర్థవంతమైన కార్యక్రమంలో నా పోస్టర్ ఎంపిక కావడం నాకు గొప్ప గౌరవం. గవర్నర్ చేతుల మీదుగా అభినందన పత్రం పొందడం జీవితంలో మరపురాని క్షణం" అని తెలిపారు.ఈ విజయంపై ఆయన కుటుంబ సభ్యులు, మిత్రులు ఆనందం వ్యక్తం చేశారు.



# సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్‌ను వాయిదా వేయాలి






**-బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తో ఎన్నికలు నిర్వహించాలి**

**-రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్ రమేష్**

తొర్రూరు నవంబర్ 23(నిజం చెప్పుతాం)స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తో కలిపి ఎన్నికలు నిర్వహించాలని,సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ ను వెంటనే వాయిదా వేయాలని రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్ డిమాండ్ చేశారు.ఆదివారం డివిజన్ కేంద్రంలో విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ చందా మల్లయ్య తో కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ ను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించి బీసీల ఓట్లతో పీఠం ఎక్కి స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేయకుండా ఎన్నికలు నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే కేంద్రం నుండి 3 వేల కోట్ల రూపాయలు మార్చి లోగా విడుదలైతాయనే సాకుతో ఎన్నికలు నిర్వహిస్తున్నారని, జూబ్లీహిల్స్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అనుకూలంగా ఉంటుందని ఎన్నికల్లో వెళ్తున్నారని అన్నారు.రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీల అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి ఢిల్లీకి వెళ్లి రాబోయే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టే విధంగా ఒత్తిడి తీసుకురావాలన్నారు.అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్లు కొద్ది రోజులోనే ఆమోదించుకున్న విషయం కేంద్ర ప్రభుత్వానికి తెలుసని గత 78 సంవత్సరాల నుండి అణగారి పోతున్న చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకుండా బడుగు బలహీన వర్గాల కు చెందిన కులాలు వారి జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో చట్టబద్ధత కల్పించాలన్నారు. ఈనెల 25న తొర్రూరు డివిజన్ కేంద్రంలో జరిగే ధర్నాను బీసీలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సిడబ్ల్యుసి చైర్ పర్సన్ నాగవాణి,బీసీ నాయకులు కొత్తూరు రమేష్ ముదిరాజ్, డాక్టర్ కూరపాటి రాధిక,చల్లా సహదేవ్, దోనుక కుమారస్వామి,కొదునూరు సధాకర్, తల్లారి అశోక్, దోనక ఐలయ్య, సాదు రాములు, పినాకపాణి, పుప్పాల మధు, కుమార్, సోమన్న, బుర్రి సత్యనారాయణ,వల్లపు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ గారు ఇదేమి చోద్యం



పాలక వీడు నవంబర్ 23 నిజం చెబుతా%శీ%న్యూస్ సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల వ్యాప్తంగా సర్పంచ్ ఎన్నికల్లో ఒక్క బీసీ కి కూడా రిజర్వేషన్ లభించకపోవడం విడ్డూరంగా ఉందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఆశ్చర్య వ్యక్తం చేశారు.. ఆదివారం నాడు మండల వ్యాప్తంగా జరిగిన బీసీ రిజర్వేషన్ల ఎంపికల్లో 42% బీసీలకు రిజర్వేషన్ కావాలని ఒకపక్క బీసీ సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా గగ్గోలు పెడుతుంటే పాలకవీడు మండల వ్యాప్తంగా ఉన్న 22 గ్రామపంచాయతీలో కనీసం ఒక్క గ్రామ పంచాయతీ కూడా బీసీలకు కేటాయించకుండా ప్రభుత్వం....జిల్లా కలెక్టర్... ఆర్డిఓ ప్రవర్తించిన తీరు బహు చిత్రంగా ఉందని బహుశా రాష్ట్రంలో ఈ చిత్ర పరిస్థితి ఏ మండలంలో కూడా లేకపోవచ్చని జిల్లా కలెక్టర్ నైతిక బాధ్యత వహించి తక్షణమే ఇక్కడ నుంచి బదిలీ చేయించుకొని వెళ్లాలని ఆయన తన అభిప్రాయాన్ని వెల్లబుచ్చారు. మొత్తం మండల వ్యాప్తంగా ఒక్క బీసీని కూడా ఎంపిక చేయక పోవడం ఏమిటని ఎందుకు స్థానిక ఆర్డిఓ నైతిక బాధ్యత వహించి తక్షణమే తన ఉద్యోగానికి రాజీనామా చేయాలని ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహించలేని వారు ఎందుకు ఎన్నికల్లో బాధ్యతలు నిర్వహిస్తున్నారని దీనిపై జిల్లా వ్యాప్తంగా బీసీ సంఘాలతో చర్చించి మంగళవారం నాడు హుజూర్నగర్ ఆర్డీవో కార్యాలయం ముందు భారీ ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని ఈ ప్రభుత్వమే కాదు గత ప్రభుత్వాలు కూడా బీసీలకు ద్రోహం చేస్తూనే వస్తున్నాయని పైగా అధికారులు కూడా మరింత మోసానికి గురి చేస్తున్నారని బీసీల అగ్రహనికి గురి కాక ముందే తిరిగి పాలకవీడు మండలంలో రిజర్వేషన్ల ప్రక్రియ చేపట్టి బీసీలకు తగు న్యాయం చేయాలని కనీసం ఒక్క పంచాయతీ కూడా బీసీలకు కేటాయించక పోవడం వెనుక ఉన్న హస్త%శీ%ఎవరిదో ప్రజలకు వివరించాలని బీసీ జాతికి వేషరతుగా క్షమాపణ చెప్పి ఉద్యోగ బాధ్యతలు నుంచి తప్పుకోవాలని ఆయన సూచించారు

# మునుగోడు మండల పరిధి గ్రామాల సర్పంచ్ అభ్యర్థుల రిజర్వేషన్ల ఖరారు

మునుగోడు నవంబర్ 23 (నిజం న్యూస్): మునుగోడు మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదలైన జీవో ప్రకారం చండూరు ఆర్డిఓ శ్రీదేవి మరియు ఎంపీడీవో యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో రిజర్వేషన్లు ఖరారు ప్రక్రియ నిర్వహించారు.

మునుగోడు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచుల రిజర్వేషన్

ఎస్సీ మహిళ లు.

1. జమస్తాన్ పల్లి2. కల్వకుంట్ల
3. కొంపెల్లి,

ఎస్సీ జనరల్.

1. కొరటికల్ 2. చీకటి మామిడి
3. కచలపురం,

బీసీ మహిళలు.

1. రత్తిపల్లి, 2. పలివేల,3.ఊకోండి, 4. మునుగోడు,

బీసీ జనరల్.

1. బీరెల్లి గూడెం, 2. కాశవారి గూడెం, 3. దుబ్బ గాల్వ,
4. చల్మెడ,

జనరల్ మహిళలు.

1. జక్కల వారి గూడెం,
2. 2.ఎలుగల గూడెం,
3. రావి గూడెం,
4. గుండ్లోరి గూడెం,
5. పులిపల్పుల, 6. సింగారం,
7. కలవలపల్లి,

జనరల్ స్థానాలు.

1. కోతులారం, 2. గంగూరి గూడెం, 3. చొల్లెడు,
4. సోలిపురం,5. ఇప్పర్తి,
6. కిష్టాపురం 7. గూడపూర్. లుగా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మరియు మండలంలోని వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచ్ ఎన్నికలలో భారీలో నిలిచే ఆశావాహులు, తదితరులు పాల్గొన్నారు...

# నేరేడుచర్ల మండలంలోని సర్పంచ్ల రిజర్వేషన్లు

**- ఎస్టీ-2, ఎస్సీ 5, బీసీ-3, జనరల్- 9**

**- మండల ప్రజా పరిషత్ స్పెషల్ ఆఫీసర్ మోహన్ రావు ఆధ్వర్యంలో.**



నేరేడుచర్ల, నవంబర్ 23/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలంలోని 19 గ్రామ పంచాయతీల వార్డులు, సర్పంచ్ ల రిజర్వేషన్లను అధికారులు ఆదివారం ప్రకటించారు. మండల స్పెషల్ ఆఫీసర్ మోహన్ రావు ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి ఎంపీ ఓ నాగరాజు ఆధ్వర్యంలో నేరేడుచర్ల మండలంలోని 19 గ్రామ పంచాయతీలు ఉండగా ఎస్టీ-2, ఎస్సీ 5, బీసీ-3, జనరల్-9 స్థానాలకు కేటాయిచారు. బూర్గులతండా (ఎస్టీ జనరల్), రోళ్ళవారిగూడెం (ఎస్టీ మహిళ), లాల్ లక్ష్మీపురం (ఎస్సీ జనరల్), ముకుందాపురం (ఎస్సీ మహిళ), పెంచికల్ న్న (ఎస్సీ జనరల్), జానల్ న్న(ఎస్సీ మహిళ), వైకుంఠాపురం(ఎస్సీ జనరల్), సోమారం (బీసీ జనరల్), యల్లారం (బీసీ మహళ), దిర్శించర్ల(బీసీ జనరల్), బోడల్ దిన్న (జనరల్ మహిళ), చిల్లేపల్లి (జనరల్ మహిళ), ఫత్తెపురం (జనరల్ మహిళ), కల్లూరు (జనరల్ మహిళ), పులగంబండ తండా (జనరల్), బక్కయ్యగూడెం (జనరల్), మేడారం (జనరల్), దాసారం (జనరల్), కందులవారిగూడెం(జనరల్) స్థానాలకు కేటాయించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీ నాయకులు నేరేడుచర్ల పి ఎస్ సి ఎస్ చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆరి బండి సురేష్ బాబు, మాజీ జెడ్పిటిసి రాపోలు నరసయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ లు చందమల్ల జయ బాబు, బచ్చలకూరి ప్రకాష్, మాజీ సర్పంచ్ పల్లెపంగా నాగరాజు, పేర్వాలా రంగారెడ్డి మాధవరెడ్డి,పగిడి నవీన్, పెద్దపంగ ప్రవీణ్, కత్తి శ్రీనివాస్ రెడ్డి, మస్కుల సుదర్శన్, లకమల రవి, గురవయ్య, రాపోలు నవీన్ నాగార్జున, పోలీస్ శాఖ వారు ఎ.ఎస్ఐ.రాములు పోలీస్ బృందం తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఎన్. సి. సి. ఆవిర్భావ దినోత్సవం..

నేరేడుచర్ల, నవంబర్ 23/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల పురపాలిక పరిధిలోని రామాపురం నందు గల ఎం జె పిటి బిసి బాలుర గురుకుల పాఠశాల ఎన్సిసి క్యాడెట్స్ 78వ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటి పాఠశాల పరిసరాలను స్వచ్ఛ సర్వేక్షన్ గావించి చైతన్య ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎన్సిసి క్యాడెట్స్ తో పాటు సీటిఓ గోపాలరావు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# 3.40లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలే ప్రభుత్వ లక్ష్యం

**- జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ రావు.**



నేరేడుచర్ల, నవంబర్ 23/నిజం చెపుతాం న్యూస్:సూర్యాపేట జిల్లాలో 3.40 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరించడమే ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా పౌరసరఫరాల అధికారి వి. మోహన్ రావుహూ ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గత సంవత్సరం 2.80లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఈ సీజన్లో జిల్లా వ్యాప్తంగా 346 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 94,698 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. వీటిలో 159 ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు, 13 మెప్మా, 148 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో, 22 ఎఫ్పిఓ (రైతు సహకార సంఘాల), 4 హాకా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాటి ద్వారా 41,626 మెట్రికట్ టన్నుల సన్న ధాన్యం, 53,071 మెట్రిక టన్నల దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటలలో రైతుల ఖాతాలో నగదును జమ చేశామన్నారు. మొత్తం ధాన్యం కొనుగోలుకు 1.10 కోట్లు కాగా ఇప్పటికే రూ.85.77 కోట్లు చెల్లించామన్నారు. 6,454 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యానికి రూ.3.22 కోట్లు బొనస్ కూడా చెల్లించినట్లు తెలిపారు . జిల్లాలో మొత్తం 3,67,710 రేషన్ కార్డులు ఉండగా 10,71,021 మంది రేషన్లబ్దిదారులు ఉన్నారని వివరించారు. నూతంగా 36వేల రేషన్ కార్డులు వచ్చాయన్నారు. ప్రతి నెల 6,042 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్నామని, 436 మెట్రిక్ టన్నుల ధాన్యం స్కూల్స్, హాస్టళ్లకుహూపంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇంకా సీజన్ పూర్తికాలేదని అన్నుకున్న ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని పూర్తి చేస్తామన్నారు. అర్హులైన వారు రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చని, అది నిరంతరం ప్రక్రియ అన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ సోముసుందర్ రెడ్డి, ఎంపీఓ నాగరాజు పాల్గొన్నారు.

# బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్పుట్టినరోజు వేడుకలు

**- బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన నాయకులు.**



నేరేడుచర్ల, నవంబర్ 23/నిజం చెపుతాం న్యూస్: తెలంగాణ రాష్ట్ర పార్టీ కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నేరేడుచర్ల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసిన నేరేడుచర్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు ,డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి. ఈ కార్యక్రమం లో నేరేడుచర్ల మాజీ మున్సిపల్ ఛైర్మన్ చందమల్ల జయబాబు , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్ , ఇంజమూరి రాములు , మండల పార్టీ ఉపాధ్యక్షులు వస్కుల సుదర్శన్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, రాపోలు నవీన్ కుమార్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, ఎస్సీ సెల్ మండల పార్టీ అధ్యక్షులు నందిపాటి గురవయ్య, మాజీ సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, లకుమల్ల రవీందర్ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ సంబంధాల వలన ఒక నిండు జీవితం బలి

హుజూర్ నగర్ నవంబర్ 23 నిజం చెపుతాం న్యూస్ సీరియల్ నెంబర్233/2025 యుఎస్ 103(1) సెక్షన్ ప్రకారం

నిందితుని వివరాలు: పాలేల్లి హుస్సైన్ తండ్రి లక్ష్మయ్య, వయసు: 40 సం.రాలు, కులం: రజక, వృత్తి: హార్వెస్టర్ డ్రైవరు ఆర్వో గానుగబండ గ్రామం, గరిడేపల్లి మండలం. గరిడేపల్లి మండలం, గానుగబండ గ్రామానికి చెందిన షేక్ సైదా హుస్సైన్-సైదాబీ భార్య భర్తలు, వారికి ఇద్దరు కుమార్తెలు సంతానం. ఇద్దరికీ వివాహాలు చేసి, భార్య భర్తలు గ్రామంలోనే కులీ పనిచేకుంటు జీవిస్తున్నారు. నేరస్తుడైన పాలేల్లి హుస్సైన్ (40 సం.) కూడా అదే గ్రామం, ఈ సం.రం వానాకాలం సీజన్ లో మృతురాలైన సైదాబీ (45 సం.రాలు) తన గ్రామస్తులతో కలిసి బచ్చన్నపేట గ్రామానికి వరి నాట్ల కు వెళ్ళగా, నేరస్తుడు కూడా వెళ్ళినాడు. అక్కడ మృతురాలైన సైదాబీ తో పరిచయం పెంచుకున్నాడు, అట్టి పరిచయం కాస్త ఇద్దరి మద్య అక్రమ సంబందానికి దారిసినది. అప్పుడప్పుడు నేరస్తుడు, మృతురాలు వారి గ్రామంలోని పోకల వెంకటేశ్వర్లు దొడ్డి లో కలుసుకునేవారు. ఈ మద్యన మృతురాలు వేరే వ్యక్తులతో మాట్లాడుతుందని నేరస్తుడు అనుమానం పెంచుకున్నాడు మరియు మృతురాలు పదేపదే ఫోన్ చేసి రమ్మని వేదిస్తుండగా ఎలాగైనా మృతురాలిని చంపాలని అనుకున్నాడు. తేదీ 19.11.2025 రోజున రాత్రి నేరస్తుడు మృతురాలిని వారు ఎప్పుడు కలుసుకునే ప్రదేశానికి రమ్మని చెప్పి, తాను ఏపీ24ఏ బి 7675 నెంబర్ గల మోటార్ సైకల్ పై తన గ్రామంలో మద్యం సేవించి, పోకల వెంకటేశ్వర్లు దొడ్డి వద్దకు వెళ్ళి, మృతురాలిని కలిసి, మాట్లాడుకున్న తరువాత ఆమెతో గొడవపడి గొంతు పిసికి చంపి అట్టి విషయం తన గ్రామానికి చెందిన షేక్ సైదమ్మ కు చెప్పి పారిపోయినాడు. కానీ అట్టి విషయం ఎవరికి తెలియనందున తేదీ 20.11.2025 రోజున మృతురాలి భర్త సైదా హుస్సైన్ తన భార్య మృతికి తన గ్రామానికి చెందిన పాలేల్లి హుస్సైన్ పై అనుమానం కలదని గరిడేపల్లి పోలీస్ స్టేషన్ నందు పిర్యాధు ఇవ్వగా ఎస్సైసి ఆర్ నెంబర్ 233/2025 యు.ఎస్194 బి ఎన్ ఎస్ ఎస్అనుమానాస్పద మృతి గా కేసు నమోదు పరిచి పరిశోదన జరిపి, తదుపరి నమ్మదగిన సమాచారం ఆదారంగా మర్డర్ కేసు గా మార్చి, తదుపరి విచారణ జరిపి నిందితుడైన పాలెల్లి హుస్సేన్ ను పట్టుబడి అతని వద్ద నుండి 1) మృతురాలి సెల్ ఫోన్ ,2) నెరస్తుని సెల్ ఫోన్ ,3) నేరానికిఉపయోగించిఏపీ 24 ఏ బి7675 నెంబర్ గల స్ప్లెండర్ ప్లస్ బైక్ లను స్వాధీనం చేసుకొని గౌరవ కోర్టు నందు హాజరు రిమాండ్ నిమిత్తం నేరస్థుని పర్చునైనది అని హుజుర్నగర్ సీఏ .జిచరమంద రాజు . తెలియపర్చినారు




# ఈ నెల 25న జరుగు సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**- మండల కన్వీనర్ నీల రామ్మూర్తి**

నేరేడుచర్ల, నవంబర్ 23/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్ల లోని అర బండి లక్ష్మీనారాయణ భవన్లో ఆదివారం సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి మాట్లాడుతూ ఈ నెల 25న సిఐటియు సూర్యాపేట జిల్లానాలుగో మహాసభలు సూర్యాపేట పట్టణంలో జరుగుతున్నాయని కార్మికుల ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారం కొరకు మహాసభలో చర్చించి నిర్ణయాలు తీసుకోవటం జరుగుతుందని గత మహాసభ నుండి ఈ మహాసభ వరకు సిఐటి సంఘం చేసిన పోరాటాలను చర్చించుకుని భవిష్యత్ కర్తవ్యాలను నిర్ణయించుకోవడం జరుగుతుందని అన్నారు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులను ఈరోజు నుండి అమలుపరుస్తున్నదని దీనివలన కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు కార్పొరేట్ శక్తులకు లాభం చేకూరుస్తూ కార్మికులకు తీవ్ర నష్టం కలిగించే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని అన్నారు లేని ఎడలో అన్ని కార్మిక సంఘాలు ఐక్యపరిచి ఐక్య పోరాటాలు చేస్తామని అన్నారు సిఐటియు పోరాటం ఫలితంగానే ఆశా కార్మికులు అంగన్వాడీ కార్మికులు మధ్యాహ్న భోజన కార్మికులు భవన నిర్మాణ కార్మికులు అనేక కార్మిక సంఘాల సమస్యలు పరిష్కారం అయినవి ఈనెల 25న జరుగు సిఐటియు సూర్యాపేట జిల్లా నాలుగో మహాసభ లో కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము



# హుజూర్ నగర్ మండల సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ల రిజర్వేషన్ ఖరారు

హుజూర్నగర్ మండలం నవంబర్ 23 నిజం చెపుతాం న్యూస్ రూరల్ హుజూర్నగర్ మండలం గ్రామపంచాయతీ మరియు వార్డు నెంబర్ల రిజర్వేషన్ ఖరారు చేయడం జరిగినది సర్పంచ్ రిజర్వేషన్లు హుజూర్నగర్ ఆర్డిఓ ఆఫీసులో ఆడియో గారి ఆధ్వర్యంలో ప్రకటించడం జరిగినది హుజూర్నగర్ మండలం 11 గ్రామపంచాయతీలు గాను మూడు ఎస్సీ నాలుగు బిసి 6 జనరల్ కేటగిరిలో ప్రకటించడం జరిగినది మన మండలంలో ఎస్టి పాపులేషన్ లేకపోవడం వల్ల ఎస్టీకి కేటాయించడం జరగలేదు ఇప్పుడు ప్రకటించిన రిజర్వేషన్ ప్రకారం గోపాలపురం కర్కాల గూడెం ఎస్సీ జనరల్ ఎస్సీ మహిళ గా ప్రకటించినారు బీసీ వారికి రెండు ప్రకటించినారు మర్రిగూడెం బీసీ మహిళ సీతారాంపురం బీసీ జనరల్ గా మరియు జనరల్ 6 ప్రకటించారు వేపల సింగారం జనరల్ మహిళ అమరవరం జనరల్ మహిళ బూరుగడ్డ జనరల్ మహిళ గా ప్రకటించినారు లక్కవరం జనరల్ అల్లిపురం జనరల్ శ్రీనివాసపురం జనరల గా ప్రకటించినారు అలాగే మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు గ్రామాల వారిగా వార్డుల రిజర్వేషన్ ప్రకటించడం జరిగినది అమరవరం గ్రామంలో 12 వార్డులు గాను 1 వ వార్డు ఎస్సీ జనరల్ రెండో వార్డు ఎస్సీ మహిళ 3 9 10 11 వార్డులు బిసి కి ప్రకటించడం జరిగింది మూడో వార్డు బీసీ మహిళ 11వ వార్డు బీసీ మహిళ తొమ్మిది పది బీసీ జనరల్. జనరల్ క్యాటగిరిలోనాలుగో వార్డ్ జనరల్ మహిళ ఐదో వార్డు జనరల్ ఆరో వార్డు జనరల్ ఏడవ వార్డు జనరల్ ఎనిమిదో వార్డు జనరల్ జనరల్ మహిళ 12వ వార్డు జనరల్ మహిళ గా ప్రకటించినారు అంజలిపురం 8 వార్డులు గాను రెండు ఎస్సి రెండు బిసి జనరల్ 4 ఎస్సీ వార్డులు నాలుగో వార్డ్ ఎస్సీ జనరల్ ఎనిమిదో వార్డు ఎస్సీ మహిళ రెండో వార్డు బీసీ జనరల్ ఆరో వార్డు బీసీ మహిళ ఒకటో వార్డు జనరల్ మహిళ మూడో వార్డు జనరల్ మహిళ ఐదో వార్డు జనరల్ ఏడవ వార్డు జనరల్ గా ప్రకటించారు బూరుగడ్డ 12 వార్డులు గాను ఎస్సీ రెండు బీసీ 4 నాలుగో వార్డ్ ఎస్సీ జనరల్ ఆరో వార్డు ఎస్సి మహిళ ఒకటో వార్డు బీసీ జనరల్ ఎనిమిదో వార్డు బీసీ మహిళ తొమ్మిదో వార్డు బీసీ జనరల్ 10వ వార్డు బీసీ మహిళ లు జనరల్ కేటగిరిలో రెండో వార్డ్ జనరల్ మూడో వార్డు జనరల్ మహిళ ఐదో వార్డ్ జనరల్ ఏడవ వార్డు జనరల్ మహిళ 11వ వార్డు జనరల్ మహిళ 12వ వార్డు జనరల్ గోపాలపురం ఎస్సీ రెండు బిసి 3 జనరల్ ఐదు వార్డులుగా ప్రకటించడం జరిగినది నాలుగో వార్డు ఎస్సీ మహిళ ఎనిమిదో వార్డు ఎస్సీ జనరల్ రెండో వార్డ్ బీసీ జనరల్. 7 వార్డు బిసి జనరల్ 10వ వార్డు బీసీ మహిళ జనరల్ కేటగిరిలో ఒకటో వార్డు జనరల్ మూడో వార్డు జనరల్ ఐదో వార్డ్ జనరల్ మహిళ ఆరో వార్డు జనరల్ మహిళ 9వ వార్డు జనరల్ గా ప్రకటించారు కర్కాల గూడెం 10 వార్డులు గాను రెండు ఎస్సీ మూడు బిసి 5 జనరల్ 8 వ వార్డు ఎస్సీ మహిళ తొమ్మిదో వార్డు ఎస్సీ జనరల్ రెండవ వార్డ్ బీసీ జనరల్ ఏడవ వార్డు బీసీ జనరల్ 10వ వార్డు బీసీ మహిళ జనరల్ ఒకటో వార్డు జనరల్ మహిళ మూడో వార్డు జనరల్ నాలుగో వార్డ్ జనరల్ ఐదో వార్డ్ జనరల్ ఆరో వార్డు జనరల్ మహిళగా ప్రకటించడం జరిగినది లక్కవరం గ్రామంలో 10 వార్డులు గాను ఎస్సీ నాలుగు బిసి ఒకటి జనరల్ ఐదు ప్రకటించడం జరిగినది రెండో వార్డు ఎస్సీ మహిళ ఆరో వార్డు ఎస్సి మహిళ ఏడో వార్డు ఎస్సీ జనరల్ ఎనిమిదో వార్డు ఎస్సీ జనరల్ నాలుగో వార్డ్ బీసీ జనరల్ ఒకటో వార్డు జనరల్ మూడో వార్డు జనరల్ ఐదవ వార్డు జనరల్ మహిళ తొమ్మిదవ వార్డు జనరల్ పదో వార్డు జనరల్ మహిళ ప్రకటించడం జరిగినది లింగగిరి గ్రామపంచాయతీ లో 10 వార్డులు ఎస్ సి 3 బిసి రెండు జనరల్ అయిదుగా ప్రకటించారు ఒకటో వార్డు ఎస్సీ జనరల్ నాలుగో వార్డ్ ఎస్సీ జనరల్ పదో వార్డు ఎస్సీ మహిళ రెండో వార్డు బీసీ మహిళ ఏడవ వార్డు బీసీ జనరల్ మూడవ వార్డు జనరల్ ఐదవ వార్డు జనరల్ మహిళ ఆరో వార్డు జనరల్ ఎనిమిదో వార్డు జనరల్ మహిళ 9 వ వార్డు జనరల్ గా ప్రకటించినారు మర్రిగూడెం 8 వార్డులు గాను రెండు ఎస్సి రెండు బీసీ నాలుగు జనరల్ కేటగిరిలో కేటాయించడం జరిగింది రెండో వార్డ్ ఎస్సీ మహిళ నాలుగో వార్డ్ ఎస్సీ జనరల్ ఏడో వార్డు బీసీ జనరల్ ఆరో వార్డు బీసీ మహిళ ఒకటో వార్డు జనరల్ మహిళ మూడో వార్డు జనరల్ మహిళ ఐదవ వార్డు జనరల్ ఎనిమిదో వార్డు జనరల్ గా ప్రకటించడం జరిగినది సీతారాంపురం 6వార్డులుగాను ఎస్సీ 1 బిసి రెండు 3 వార్డులుగా ప్రకటించడం జరిగినది 2వ వార్డ్ ఎస్సీ జనరల మూడోవాడు బీసీ జనరల్ ఆరో వార్డు బీసీ మహిళ 1వ వార్డు జనరల్ నాలుగో వార్డ్ జనరల్ మహిళ ఐదవ వార్డు జనరల్ మహిళ గా ప్రకటించడం జరిగినది శ్రీనివాసపురం 10 వార్డులు గాని ఎస్సీ 3 బీసీ రెండు జనరల్ అయిదు ప్రకటించడం జరిగినది ఆరో వార్డు ఎస్సీ జనరల్ ఏడవ వార్డు ఎస్సి మహిళ 10వ వార్డు ఎస్సీ జనరల్ ఒకటో వార్డు బీసీ మహిళ తొమ్మిదో వార్డు బీసీ జనరల్ రెండో వార్డు జనరల్ మూడో వార్డు జనరల్ మహిళా నాలుగో వార్డ్ జనరల్ మహిళ ఐదవ వార్డు జనరల్ ఎనిమిదో వార్డు జనరల్బీ గా ప్రకటించడం జరిగినది వేపల సింగారం గ్రామపంచాయతీలు 14 వార్డులు గాను మూడు ఎస్సీ నాలుగు బిసి ఏడు జనరల్ గా ప్రకటించడం జరిగినది నాలుగో వార్డ్ ఎస్సీ జనరల్ ఐదవ వార్డు ఎస్సీ జనరల్ 14వ వార్డు ఎస్సీ మహిళ రెండో వార్డు బీసీ మహిళ మూడో వార్డు బీసీ జనరల్ ఏడవ వార్డ్ బీసీ జనరల్ 11వ వార్డు బీసీ మహిళ ఒకటో వార్డు జనరల్ 6వ వార్డు జనరల్ ఎనిమిదో వార్డు జనరల్ మహిళ 9వ వార్డు జనరల్ పదో వార్డు జనరల్ మహిళ 12వ వార్డు జనరల్ 13వ వార్డు జనరల్ మహిళ గా ప్రకటించడం జరిగినది ఈ కార్యక్రమం ఆర్డిఓ మరియు ఎంపీడీవో వారి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు మధ్యన ప్రకటించడం జరిగినది

# భగవద్గీత ప్రవచనాలు 14వ రోజు ఘనంగా నిర్వహించారు




హుజూర్ నగర్ నవంబర్ 23 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ పట్టణ వర్ధక సంఘం భవనంలో, భగవద్గీతా ప్రవచనాల శ్రేణిలో భాగంగా ఈ ఆదివారం 14వ అధ్యాయం ప్రశాంతమైన ఆధ్యాత్మిక వ్వాతావరణంలో విజయవంతంగా నిర్వహించబడిందిమహిళా భక్తుల ఆధ్వర్యంలో జరిగిన విష్ణు సహస్రనామ పారాయణం, దామోదర హారతి కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని అనుగ్రహాన్ని పొందారు. ఈ సందర్భంగా ప్రవచనకర్త మన్ హృషీకేశ్ దాస్ 14వ అధ్యాయం యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను స్పష్టంగా మరియు హృదయానికి హత్తుకునే రీతిలో వివరించారు మనిషి ప్రవర్తన, ఆలోచనలు, స్వభావం ఇవన్నీ సత్వం, రజసం, తమసం అనే మూడు గుణాల ప్రభావంతో రూపుదిద్దుకుంటాయిసాత్విక గుణాన్ని పెంపొందించుకుంటే మన జీవనంలో శాంతి, జ్ఞానం, భక్తి సహజంగానే వికసిస్తాయని ఆయన ప్రసంగంలో వివరించారుకార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన మట్టపల్లి శ్రీమన్నారాయణకార్యక్రమానికి హాజరైన భక్తులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారుప్రసాద దాతలుశ్రీ కంబంపాటి వెంకట సత్య రమేశ్ ధర్మపత్ని కవిత తమ కుటుంబ సభ్యులతో కలిసి భక్తులకు రుచికరమైన ప్రసాదాన్ని సమర్పించి, భగవంతుని సేవలో భాగమయ్యారు. ఈ కార్యక్రమంలో తమ్మన సుజాత నాగలక్ష్మి శ్రీదేవి గాయత్రి కాటేపల్లి నర్సింహరావు శ్రీ భోగ్గవరపు రాధ లక్ష్మణ్ కామిశెట్టి చిరంజీవి వెంకటేశ్వర్లు హరీశ్వెంకటలక్ష్మిపోలిశెట్టి వెంకటేశ్వర్లు బండి నాగేశ్వరరావు చారి ముషం సత్యనారాయణ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి వేడుకలు



నవంబర్ 23 సూర్యాపేట (నిజం చెప్పుతాం) సూర్యాపేట: భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతి వేడుకలు సూర్యాపేటలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా గల సత్రం బజార్ ప్రాంతంలోని స్వామి మందిరంలో ఉదయం సుప్రభాతంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం భక్తులు 100 జ్యోతులతో చేసిన మహానగర సంకీర్తన, రుద్రాభిషేకం భక్తి పారవశ్యాన్ని నింపాయి. బాలవికాస్ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. మధ్యాహ్నం నారాయణ సేవగా భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. అలాగే వివిధ మాలదారుల స్వాములకు ప్రత్యేక సేవలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు భజనలతో కార్యక్రమాలు కొనసాగగా, జులా సేవ




అనంతరం మహా హారతితో వేడుకలు ముగించాయి. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామి శతజయంతి వేడుకలను విజయవంతం చేశారు.

# ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేతగా లక్ష్య సేన్.. టైటిల్ నిరీక్షణకు తెర

భారత స్టార్ షట్లర్ లక్ష్య సేన్ తన టైటిల్ నిరీక్షణకు తెరదించాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ సూపర్ 500 టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. ఆదివారం జరిగిన ఫైనల్‌లో జపాన్ క్రీడాకారుడు యుషి టనాకాను 21-15, 21-11 తేడాతో సునాయాసంగా ఓడించి విజేతగా నిలిచాడు. ఈ ఫైనల్ మ్యాచ్ లక్ష్య సేన్ కెరీర్‌లోనే అత్యంత సులువైన ఫైనల్స్‌లో ఒకటిగా నిలిచింది.

# బిజెపి పార్టీ జిల్లా నూతన కమిటీ లో ఎన్నికైన అభ్యర్థులకు ఘన సన్మానం



కోదాడ, నవంబర్ 23 ( నిజం చెపుతాం ) సూర్యాపేట జిల్లా బిజెపి పార్టీ నూతన కమిటీ లో ఎన్నికైన అభ్యర్థుల సన్మాన కార్యక్రమాన్ని ఆదివారం కోదాడ పట్టణంలోని బిజెపి రాష్ట్ర నాయకులు మల్లెబోయిన అంజి యాదవ్ నివాసంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నికలలో ఎన్నికైన పార్టీ నాయకులు ప్రధాన కార్యదర్శి గా వంగవీటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మల్లెబోయిన వెంకటేష్ బాబు, కార్యదర్శి ఎరగాని కళావతి రాధాకృష్ణ కార్యదర్శి శ్రీను నాయక్ లను శాలవాకప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నికై బాధ్యతలు చేపట్టిన నాయకులు మాట్లాడుతూ. పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని. సభ్యుల మధ్య ఐక్యత సంస్థాగత పెరుగుదలకు కృషి చేస్తామని ఆసక్తి వ్యక్తం చేశారు. శ్రేణుల సహాయంతో జిల్లా అభివృద్ధికి పార్టీ ఉద్దేశాల సాధనకు కృషి చేస్తామన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, ఓరుగంటి పురుషోత్తం, సుంకర లింగారెడ్డి, రవి నాయక్, రాధాకృష్ణ, దేవునూరి లక్ష్మి, నాగేంద్ర చారి, గాదరి పుల్లారావు, వంగాల పిచ్చయ్య, అంబటి సుధాకర్ రెడ్డి, కనుమర్లపూడి శ్రీహరి, మీసాల మార్కండేయ, బొమ్మ శ్రీను, సంపేట భాగ్యరాజు, మారుతి కొండయ్య మరియు తదితరులు నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సర్పంచి ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు

**- గరిడేపల్లి మండలం సర్పంచి రిజర్వేషన్ల వివరాలు**



గరిడేపల్లి నవంబర్ 23 (నిజం చెపుతాం)మొత్తం గ్రామ పంచాయతీల సంఖ్య : 33 పూర్తి వివరాలు 1. గరిడేపల్లి - బిసి మహిళ, 2. పొనుగోడు - బిసి జనరల్, 3. సర్వారం - బిసి మహిళ, 4. రాయినిగూడెం - బిసి జనరల్, 5. వెలిదండ - బిసి జనరల్, 6. గానుగ బండ - బిసి మహిళ, 7. కట్ట వారి గూడెం - బిసి జనరల్, 8. కోనాయిగూడెం - బిసి మహిళ, 9. కల్మలచెరువు - ఎస్సీ జనరల్, 10. తాళ్ల మల్కాపురం - ఎస్సీ జనరల్, 11. పరెడ్డిగూడెం - ఎస్సీ జనరల్, 12. అప్పన్నపేట - ఎస్సీ మహిళ, 13. కాల్వపల్లి - ఎస్సీ మహిళ, 14. కోదండ రామపురం - ఎస్సీ మహిళ, 15. చిన్న గారకుంట తండా - ఎస్టీ జనరల్, 16. లక్ష తండా - ఎస్టీ మహిళ, 17. శీతల తండా - ఎస్టీ జనరల్, 18. అబ్బి రెడ్డిగూడెం - జనరల్ మహిళ,19. ఎల్బీనగర్ - జనరల్, 20. లక్ష్మీపురం - జనరల్, 21. మంగాపురం - జనరల్, 22. గడ్డిపల్లి - జనరల్ మహిళ, 23. గారకుంట - తండా జనరల్ మహిళ, 24. కాచ వారి గూడెం - జనరల్, 25. కీతవారిగూడెం - జనరల్, 26. వెంకట్రాంపురం - జనరల్ మహిళ, 27. కుతుబ్షాపురం - జనరల్, 28. రామచంద్రాపురం - జనరల్ మహిళ, 29. రంగాపురం - జనరల్ మహిళ, 30. రేగులగడ్డ తండా - జనరల్, 31. కొత్తగూడెం - జనరల్ మహిళ, 32. మర్రికుంట - జనరల్ 33. కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీ కొండాయిగూడెం జనరల్ మహిళ గా ఖరారు చేయడం జరిగింది.

# మహిళల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత...ఎమ్మెల్యే



నాగారం నవంబర్ 23. నిజం చెప్తాం చెపుతాం తెలంగాణ రాష్ట్రంలో మహిళల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధిక ప్రాధాన్యాతను ఇస్తున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. ఆదివారం నాగారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లోనే మహిళలకు తగిన గౌరవం లభిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఆడపడుచుల దీవెనలు ముఖ్యమంత్రిపై ఎల్లవేళలా ఉండాలని ఆయన అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సబ్సిడీ గ్యాస్ డ్వాక్రా మహిళ సంఘాలకు పావలా వడ్డీ రుణాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ హరిచంద్ర ప్రసాద్ ఎంపీడీవో బీమ్ సింగ్ ఏపిఎం శోభారాణి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల బుచ్చిబాబు తోడుసు లింగయ్య కడియం పరమేశ్వర్ కన్నెబోయిన వెంకట భిక్షం పానుగంటి నరసింహారెడ్డి కొలిపాక సాయికుమార్ దశరథ ఆంజనేయులు వెంకన్న రాజు నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# కురుమలకు రాజకీయంగా మాకు రావాల్సిన వాటా మాకు ఇవ్వాలి




సోమాజిగూడ, నవంబర్ 23(నిజం చెప్తాం): జనాభా పరంగా 14 శాతం ఉన్న కురుమలకు రాజకీయంగా, ఉద్యోగాపరంగా మాకు రావాల్సిన వాటా మాకు 14 శాతం రిజర్వేషన్లు మాకు ఇవ్వాలనీ కురుమ యువ చైతన్య సమితి ఫౌండర్ వెన్నెల అన్నారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన కురుమలకు పెన్షన్ మంజూరుచేయాలని, గొంగడినేసే కురుమలకోసం, ఒగ్గు కథలకోసం వాడే డొల్లు తయారుచేసే వారికి ప్రభుత్వం సహాయం అందించి పరిశ్రమ స్థాపించాలని డిమాండ్ చేశారు. కురుమ సోదరులు ప్రతి ఒక్కరు పేరు చివర కురుమ అని పెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్నె వెన్నెల కురుమ యువ చైతన్య సమితి ఫౌండర్, ఎమ్మే మహేందర్ కురుమ ప్రెసిడెంట్, బందారి శ్రీశైలం కురుమ వర్కింగ్ ప్రెసిడెంట్, కోడారి నరేంద్ర కురుమ జనరల్ సెక్రెటరీ, దయ్యాల రాజు వైస్ ప్రెసిడెంట్, మందల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరం కి అనూహ్య స్పందన..

శేరిలింగంపల్లి, నవంబర్ 23 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని లక్ష్మి నగర్ కాలని లొ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం లో పాల్గొన్న లక్ష్మి నగర్ కాలని వాసులకు, ఆరోగ్య పరీక్షలు చేయించు కున్న 374 మంది ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి డాక్టర్లు సూచనలు చేసారు. ఈ వైద్య శిబిరాని నిర్వహించుటకు సహకరించిన మోహన్ ముదిరాజ్ కి, ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించుటకు మా వెన్నంటె ఉండి నడిపించిన శేరిలింగంపల్లి ఏం.ఎల్.ఏ అరెకపూడి గాంధి కి , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మువ్వ సత్యనారాయణ, మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్ , రఘునాథ్ రెడ్డి , గంగాధర్ రావు , బాలు నాయుడు కి,శ్రీమతి మేక సరిత , ఏ.యెన్.దుర్గా రావు , వీరేందర్ గౌడ్ , తిరుపతి కి, ఖాజా, ఉత్తమ్ , ఆకుల లక్ష్మణ్, కిరణ్ యాదవ్ కి, శ్రీమతి రోజ, శ్రీ గోపరాజు శ్రీనివాస్ , శ్రీమతి బొబ్బా నవతా రెడ్డి, శ్రీమతి విమల ,ఆర్. వెంకటేశ్వర్లు ,మాతో గత నాలుగు సంవత్సరాలుగా కలిసి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యానికి, డాక్టర్స్ కి, వైద్య సిబ్బందికి, వారి ఉద్యోగులకు, గత 20 సంవత్సరాలుగా మా వెన్నంటే ఉండి నడిపిస్తున్న మన మియాపూర్ డి ఎస్ ఆర్ కె టీమ్ సభ్యులకు, భాషా, రవి ,రాంబాబు ,పరమేష్ ,సుబ్బారావు ,ఎస్.శ్రీనివాస్ , రాజేంద్ర ప్రసాద్ , నాయుడు , చలపతి రావు ,ఆలపాటి శివాజి , వి.లక్ష్మణరావు ,ఎస్.ఎస్.ఆర్.సి, మూర్తి , వెంకట్ రావు , కర్రా మూర్తి , దోనేపూడి శ్రీధర్ , కృష్ణ కిషోర్ , సి. శ్రీనివాసులు ,నరసింహారావు ,కామేశ్వర రావు ,చక్రపాణి , సుధీర్ ,పోపూరి మధు , మేడికొండ సురేష్ ,కర్రి నాని ,భార్గవ్ ,శ్రీ రామ్ ,హనుమంతు , అశోక్ , రాజేష్ ,ముఖ్యంగా లక్ష్మి నగర్ కాలని ముఖ్యులు శ్రీధర్ , రామి రెడ్డి , మహిపాల్ , రాజు , నరేందర్ , వీరభద్ర రావు , ప్రవీణ్ , నరేశ్ అలాగే మా తో పాటు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించుటకు అను నిత్యం ఎంతో కష్టపడిన ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు మా సోదర సమానులు అయిన వినోద్ చౌదరి, రాకేష్ చౌదరి, రావిళ్ళ శ్రీను చౌదరి, శ్రీకాంత్, పెదబాబు, ఎస్. ప్రసాద్, కిలారి ప్రసాద్, సంతోష్, నరేష్ (నాని) తులసి, రాజేష్, శ్రీ మధు సూదన్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, రాజేష్ చౌదరి, రాము, లక్ష్మణ్, జేశ్వంత్, బాలు, చిన్న, మోహన్ రావు, శ్రీకాంత్, రవి మన ప్రసాద్స్ ఫౌండేషన్ తరుపున హృదయ పూర్వక కృతజ్ఞతలు. మీ సహకారానికి ధన్యవాదాలు. అలాగే బిగ్ టీవీ యాజమాన్యం కి, బాణం టీవీ యాజమాన్యం కి అలాగే చేతన ఫౌండేషన్ చైర్మన్ వెనిగళ్ళ రవి కుమార్ , చేతన ఫౌండేషన్ సభ్యులు అందరికి , లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ మంజీర సభ్యులు అందరికి మా ప్రత్యేక కృతజ్ఞతలు. సేవే లక్ష్యం-సేవే ముఖ్యం గా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడానికి మీ అందరి సహకారం అందించాలని డి ఎస్ ఆర్ కె ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, చేతన ఫౌండేషన్ సభ్యులు లీలా ప్రసాద్ డైరెక్టర్ ప్రసాద్స్ ఫౌండేషన్నే, చేతన ఫౌండేషన్ సభ్యులు ఈ సందర్భంగా కోరారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



వంగూర్ నవంబర్ 23 నిజం చెపుతాంవంగూరు మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన వంగూరి బైండ్ల బాలయ్య ఇటీవల గుండెపోటుతో మరణించాడు ఆదివారం వంగూరు గ్రామ శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 35 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు అతి చిన్న వయస్సు లో కథలు , ఆటపాటలతో అందర్నీ ఉత్సాహపరిచే వ్యక్తి నేడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం అని ఆయన చేసిన సేవలు కొనియాడారు . బాలయ్య మరణం తీరని లోటు అని అన్నారు కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థాన కమిటీ అధ్యక్షులు బండపల్లి శివకుమార్ ఉపాధ్యక్షులు శ్రీశైలం, వగ్గు నారాయణ ప్రధాన కార్యదర్శి బండపల్లి సైదులు సహాయ కార్యదర్శులు కోటయ్య మోహన్, కోశాధికారి అయినాల రమేష్ సాంస్కృతిక మరియు ప్రచార కార్యదర్శులు బండపల్లి రామస్వామి శివుడు ప్రవీణ్ గౌరవ అధ్యక్షులు బండపల్లి శివరాములు, పరమేష్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గజ మాలతో సత్కారం

**- రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గ్యార నరసింహ...**



మాడ్గుల నవంబర్ 23( నిజం చెపుతాం): టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు కొండ్రు పుష్పలీల ఆదివారం ఆమె జన్మదినం సందర్భంగా హైదరాబాదులోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గ్యార నరసింహ రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జింకల భాస్కర్ శాలువా,గజమాలతో సత్కరించి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# బీఎస్పీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జీ గా శంకరోల్ల సురేష్ ముదిరాజ్ నియామకం..



శేరిలింగంపల్లి, నవంబర్ 23 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – బహుజన సమాజ్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జీ గా శంకరోల్ల సురేష్ ముదిరాజ్ నియామకం అయ్యారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దొడ్డి. శ్రీనివాస్ , జిల్లా ఇంచార్జీ.రవికుమార్ ముదిరాజ్ లు నియమించారు. ఈ సందర్భంగా సురేష్ ముదిరాజ్ మాట్లాడుతు తనపై నమ్మకం ఉంచి నాకు ఈ బాద్యత అప్పజెప్పిన%శీ%దుకు మాజి ముఖ్యమంత్రి, జాతీయ అధ్యక్షురాలు మాయావతి, రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాహీం శేఖర్, రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ బి. రవికుమార్ ముదిరాజ్, శేరిలింగంపల్లి అధ్యక్షుడు నాగరాజు లకు కృతజ్ఞతలు తెలిపాడు. తన పై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు: అందరి సలహాలు, సూచలు తీసుకుని పార్టీని బలోపేతంచేస్తానాని, వారి నమ్మకాన్ని నిలబెడతానన్నారు. ఈకార్యక్రమ%శీ%లో చందానగర్ డివిజన్ అధ్యక్షులు కే. శేఖర్, హఫీజ్ పేట్ అధ్యక్షురాలు వై లక్ష్మీ, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మాధవ్, చిన్న, శ్రీనివాస్, మాలకొండయ్యా, రాణి, సుశీల, చంద్రయ్య,, నరెందర్ రెడ్డి, కే.రమాదేవి, నరసమ్మ, నాణేశ్వరరావు, అన్నపూర్ణ, విజయలక్ష్మి, బి. లక్ష్మణ్, పి.నాగమణి,.లీల, రమా, రామమ్మ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్



శేర్లింగంపల్లి మజీద్ బండ నవంబర్ 23 ఆదివారం( నిజం చెపుతాం న్యూస్ ) శేర్లింగంపల్లి నియోజకవర్గంలమజీద్ బండ లోని మారబోయి నకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్

# ప్రాథమిక పాఠశాల లో బాత్రూమ్స్ లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థి విద్యార్థినీలు

**- పట్టించుకోని అధికారులు**



వంగూరు నవంబర్23(నిజంచెపుతాం)నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టాయిలెట్స్ బాత్రూం లేక ఇబ్బంది పడుతున్నారు. ప్రాథమిక పాఠశాలకు టాయిలెట్స్ బాత్రూంలకు మంజూరైన వాటిని ఇంకా కంప్లీట్ చేయకుండా వారి నిధులను తీసుకున్నారు. మంజూరైన నిధులను గత ఆరు నెలల క్రిందట గ్రామపంచాయతీ నుండి కాంట్రాక్టర్ తిరుమలయ్య తీసుకోవడం జరిగింది. అదేవిధంగా ప్రాథమిక పాఠశాల స్కూల్ గేటు కూడా నాణ్యత లేకుండా బిగించడంతో అది కూడా పడిపోయింది.ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఏఈ మణిపాల్ స్పందించకపోవడంతో పిల్లల తల్లిదండ్రులు స్కూలుకు పంపించడానికి ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలకు పంపించడానికి ఇష్టం లేక ప్రవేట్ స్కూల్ లకు పంపుతున్న తరుణంలో ఇప్పుడిప్పుడే ప్రభుత్వం పై నమ్మకం వస్తుంది. ఇప్పటికైనా వెంటనే అధికారులు స్పందించి స్కూలు గేటు టాయిలెట్ బాత్రూం త్వరగా చేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరుతున్నారు.

# పేదోడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



కేశంపేట నవంబర్ 23 (నిజం చెపుతాం)కేశంపేట :రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నదని మండల కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మల్లేశ్ యాదవ్ అన్నారు.ఆదివారం మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామానికి చెందిన అల్లు ఉపేందర్ రెడీ,రామచంద్రమ్మ ఇల్లు పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ పేదోడు సొంతింటి కల నెరవేరాలని లక్ష్యంతోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వేంకటనరసింహ రెడ్డి ఆలుగడ్డ మల్లేష్ యాదవ్ గ్రామస్తులు ఉన్నారు...

# డ్రైవర్లకు మద్దతుగా బిజెపి జిల్లాఓబీసీ అధ్యక్షుడు నిరంజన్ గౌడ్




ఊర్కొండ 21 నిజం చెపుతాం నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ జిన్నింగ్ మిల్లు ఊర్కొండ స్థానికులు లారీ ఓనర్లకు ఉపాధి అవకాశము ఇవ్వాలని బిజెపి జిల్లా అధ్యక్షులు నిరంజన్ గౌడ్ డిమాండ్ చేశారు. స్థానికులకు అవకాశం ఇవ్వకపోతే ధర్నాలు చేపడతామని. మిల్లు యాజమాన్యాన్ని.కాంటాక్ట్ ను. సిసి అధికారులను హెచ్చరించారు. ఊర్కొండ మండల కేంద్రంలోని ప్రతి ఒక్క డ్రైవర్ లారీ ఓనర్లను డ్రైవర్లను లారీలకు ఉపాధి అవకాశం కల్పియాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి, టిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు. ఉరుకొండ పేట ప్రజలు యువకులు పాల్గొన్నారు

# కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా మల్లికార్జున్



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం చెప్పుతాం నవంబర్ 22 కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఏలే మల్లికార్జున్ ను నియమిస్తూ ఏ ఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసి వేణుగోపాల్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా అధ్యక్ష పదవి కోసం 30 మంది పోటీ పడగా ఏఐసిసి అధిష్టానం మాత్రం మల్లికార్జున్ వైపే మొగ్గుచూపి అతనిని అధ్యక్షుడిగా ప్రకటించడం పట్ల హర్షత్రేఖాలు వ్యక్తమవుతున్నాయి. మారుమూల మండలమైన నిజాంసాగర్ కు చెందిన యువ నాయకులు ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతలు గల వ్యక్తిగా అందరితో కలుపుగోలుగా ఉండడంతో అతనికి పదవి వచ్చినట్లు తెలుస్తోంది. డిసిసి అధ్యక్షులుగా నియామకమైన ఏలే మల్లికార్జున్ ప్రస్థానం ఇలా కొనసాగింది. వైయస్సార్ ప్రభుత్వం హయాంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్గా నిజాంసాగర్ మండల వైస్ ఎంపీపీగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ప్రస్తుతం పని చేస్తున్నారు. ఆయన అంచలంచలుగా జిల్లా స్థాయి కేతగడం పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా మారుమూల ప్రాంతమైన జుక్కల్ నియోజవర్గానికి ఈసారి ఎలాగైనా డీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాల్సిందే అని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావు, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావులు హైకమాండ్ పై తీవ్ర ఒత్తిడి చేయడంతో నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యువ నాయకుడు అయిన ఏలే మల్లికార్జున్ కు అధ్యక్ష పదవిని ఇస్తూ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. డిసిసి అధ్యక్షుడిగా ఏలే మల్లికార్జున్ నియామకమైనట్లుగా తెలియగానే జుక్కల్ నియోజకవర్గంతో పాటు నిజాంసాగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు సంబరాలు జరుపుకున్నారు.

# కొత్తపేట గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చేరల పంపిణీ!!



జన్నారం,నవంబర్ 23,(నిజం చెపుతాం న్యూస్) మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ నిర్వహించారు.తెలంగాణ ప్రగతి కోసమే మహిళలను ఉన్నత స్థాయిలో ఉంచడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమం పథకాలు తెలుస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల పట్ల అపారమైన గౌరవంతో మీకోసమే అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది, కొత్తపేట మహిళలు ప్రజలు పాల్గొన్నారు..

# రోడ్డు ప్రమాదాలపై డిఫెన్సివ్ డ్రైవింగ్ పై నిర్మల్ పోలీసుల అవగాహన




నవంబర్ 23 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ పై నిర్మల్ పోలీసుల ప్రత్యేక అవగాహన కార్యక్రమాలురోడ్డు ప్రమాదాల నివారణకు డిఫెన్సివ్ డ్రైవింగే తారక మంత్రండిఫెన్సివ్ డ్రైవింగ్తో ప్రమాదాలు తగ్గుతాయి ు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంచడం అత్యవసరమని భావించిన నిర్మల్ జిల్లా పోలీసులు, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశానుసారం ఈరోజు జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో, గ్రామాల్లో, రహదారులపై ప్రయాణిస్తున్న వాహనదారులకు డిఫెన్సివ్ డ్రైవింగ్ ప్రాముఖ్యతను వివరించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలను పాటించడం వలన మనల్ని మనం కాపాడుకోవడం తో పాటు రోడ్డు ప్రమాదాలను తగ్గించ వచ్చు అని పోలీసులు స్పష్టం చేశారు. అంతే కాకుండా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ఒకవేళ అలా నడిపితే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.ప్రతీ ఒక్కరు రాంగ్ రూట్ లో వస్తున్న వాహనాలను ముందుగానే గుర్తించాలన్నారు.మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవ్ చేసే డ్రైవర్లను దూరం నుంచి గుర్తించి, వారితో సురక్షిత దూరం పాటించాలి అని తెలియ జేశారు.రోడ్డుపక్కన పార్క్ చేసిన వాహనాల డోర్లు అకస్మాత్తుగా తెరచే అవకాశం ఉన్నందున వాటి నుండి దూరంగా ఉండాలన్నారు. అంతే కాకుండా ట్రాఫిక్ సిగ్నల్ జంప్ చేసే వాహనాలను గమనించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ముందున్న వాహనం అకస్మికంగా బ్రేక్ వేస్తే ఢీకొనే ప్రమాదం ఉన్నందున తగినంత దూరం పాటించాలన్నారు.మద్యం సేవించి వాహనం నడిపితే ప్రాణాలకు ముప్పే కాకుండా, కఠిన చర్యలు తప్పవని, ఇలా చేసిన వారిపై కోర్టు ద్వారా చట్ట పరమైన శిక్షలు విధించి జరిమానాలు విధించ బడుతాయని హెచ్చరించారు.జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్.హెచ్.ఓ లు, సిబ్బంది పాల్గొని ప్రజలకు డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలను, డ్రంక్ అండ్ డ్రైవ్ గురించి అవగాహన కల్పించారు.

# ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన మరో లారీ

నేరడిగొండ నవంబర్, 23(నిజం న్యూస్, రిపోర్టర్ ): అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని బోథ్ ఎక్స్ రోడ్ వద్ద ఆదివారం ఉదయం నాలుగు గంటల ప్రాంతంలో ఆగి ఉన్న లారీని మరో లారీ ఢీ కొట్టిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బోథ్ ఎక్స్ రోడ్ వద్ద ఆగి ఉన్న లారీని మరో లారీ ఢీకొనడంతో ఆగి ఉన్నలారీ డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు.వెంటనే గాయపడ్డ డ్రైవర్ ను 108 అంబులెన్సు లో ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి కి తరలించారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.




# జామ మజీద్ షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన బోథ్ ఎమ్మెల్యే శ్రీ అనిల్ జాదవ్



నేరడిగొండ నవంబర్ 23(నిజం న్యూస్, ప్రతినిధి ):ఈ రోజు నేరడిగొండ మండల కేంద్రంలో స్థానిక జామ మజీత్ లో షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి కృత్షతలు తెలిపిన మండల మైనారిటి సోదరులు అనంతరం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి జామ మజీద్ లో మైనారిటీ మత పెద్దలు మజీత్ కమిటీ సభ్యులు అందరూ ఎమ్మెల్యే కి పూలమాల వేసిశాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల మైనారిటీ మత పెద్దలు మజీత్ కమిటీ సభ్యులు పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# తిమ్మరావుపేట సమీపంలో సాగర కాలువలో ఈత కొడుతూ యువకుడు గల్లంతూ

**- సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్న పోలీసులు.**



నిజం న్యూస్ నవంబర్23 (నియోజకవర్గ రిపోర్టర్ రాము )ఏన్కూర్. మండల పరిధిలోని తిమ్మరావుపేట సమీపంలోని సాగర్ కాలువలో ఆదివారం తిమ్మరావుపేట గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్ ( 28) అనే యువకుడు ఈత కొడుతూ గల్లంతైన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం దుర్గాప్రసాద్ ఎలక్ట్రిషన్ గా విధులు నిర్వహిస్తూ, సాగర్ కాలువలో ఈత కొడుతూ గల్లంతు కావడంతో సంఘటన ప్రదేశానికి ఏన్కూరు పోలీసులు చేరుకొని వివరాలు సేకరించడం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు సాగర కాలువ దగ్గర వచ్చి చూడడం జరిగింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆడబిడ్డలకు పుట్టింటి కానుకగా ఇందిరమ్మ చీరల పంపిణీ





**- పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ నవంబర్ 22 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం అశోక్ నగర్‌లోని కిన్నెర కల్యాణ మండపంలో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆడబిడ్డలకు పుట్టింటి కానుకగా ఇందిరమ్మ చీరల పంపిణీలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారుమహిళల శ్రేయస్సు కోసమే అన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, మహిళల గౌరవం, వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ గొప్ప సంక్షేమ పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. పద్దెనిమిది ఏళ్లు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందేలా చూడాలని అధికారులకు సూచించారు.ఈ పంపిణీ కార్యక్రమాన్ని దశలవారీగా నిర్వహిస్తున్నట్లు సీతక్క వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు మొదటి దశ, పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుంచి 9 వరకు రెండో దశగా అమలు చేయాలని స్పష్టం చేశారు. అధికారుల పర్యవేక్షణ, తెలంగాణ సంప్రదాయం:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రతి నియోజకవర్గానికి ఉప కలెక్టర్ లేదా ప్రాంతీయ అభివృద్ధి అధికారి స్థాయి అధికారిని ప్రత్యేక పర్యవేక్షకులుగా ఉంటారని ఈ సందర్భంగా తెలిపారు. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం అనేది తెలంగాణ సంప్రదాయమని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరలు పంచాలని నిర్ణయించిందన్నారు నియోజకవర్గాలలోని అన్ని మండలాలకు మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాకుండా, వాటికి మహిళలను యజమానులను చేశామన్నారు. పాఠశాలల్లో దుస్తుల తయారీ (యూనిఫాం కుట్టే) బాధ్యతను మహిళా సంఘాలకే అప్పగించామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి సుధీర్, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అదనపు సంచాలకులు బండారి నరేష్, జిల్లా అధికారి ఎం నాగార్జున, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి కే సునీత, మహిళా ఉపాధి తెలంగాణ ప్రగతి సంస్థ అధికారులు స్వర్ణ జ్యోతి, నాగజ్యోతి, ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివ సైదులు, పినపాక నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, శివాలయం అధ్యక్షుడు కూచిపూడి బాబు, 14 టైర్ సంఘం అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షులుగా దేవి ప్రసన్న నియామకం హర్షనీయం

**- కష్టపడ్డ కార్యకర్తకు న్యాయం జరిగింది అనడానికి నిదర్శనం**
**- మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కురపాటి సౌజన్య**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ నవంబర్ 22 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తోట దేవి ప్రసన్న ను నియమించడం హర్షినియం అని ఆదివారం నాడు మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు కురపాటి సౌజన్య శాలువ సత్కరించారు. వారు మాట్లాడుతూ ఏఐసిసి ప్రకటించినటువంటి తెలంగాణ రాష్ట్రంలోని డిసిసి అధ్యక్షులు ప్రకటించిన జిల్లాలో కష్టపడి అంచలంచలుగా ఎదిగి మహిళా కాంగ్రెస్ ని జిల్లా వ్యాప్తంగా బలపరిచి ప్రతి మండలంలో గ్రామస్థాయి దాకా కార్యకర్తలతో పరిచయాలు ఉన్న వ్యక్తి దేవి ప్రసన్న. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నో రకాలుగా ఇబ్బందులు గురిచేసి అక్రమ కేసులు బనాయించి నిర్బంధలకు గురిజేసిన భయపడకుండా పార్టీ మెంబర్షిప్ గాని కార్యకర్తలకు ఏ అవసరమైన గాని ఒక మహిళ అనేది మర్చిపోయా నేనున్నా అని పార్టీ కోసం కష్టపడ్డ వ్యక్తి కి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం చాలా సంతోషం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నాయకులు వీరి నియామకం పట్ల సంతోషం వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ నాయకులు వేముల స్వరూప, నాజీమా బేగం,సప్పిడి మాధురి, ఇస్లావత్ ద్వాలి తదితరులు పాల్గొన్నారు.

# మాగి ముఖేష్‌కు ఘన సన్మానం..

**- స్వేరోస్ ఆధ్వర్యంలో నాగులవంచ జూనియర్ కళాశాల అధ్యాపకుల సత్కారం...**
**-సేవా భావంతో ముందుకు సాగుతున్న మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మాగి ముఖేష్...**
**- సమాజ సేవకు గుర్తింపుగా ప్రత్యేక కార్యక్రమం...**



బోనకల్ నవంబర్ 23.నిజం చెపుతాం మధిర స్వేరోస్ ఆధ్వర్యంలో నాగులవంచ జూనియర్ కళాశాల అధ్యాపకులు.మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్‌కు ఘన సన్మానం చేశారు. సమాజ సేవ పట్ల అంకితభావంతో ముందుకు సాగుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధి, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలుస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతున్నందుకు గుర్తింపుగా ఈ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ,మాగి ముఖేష్ సేవా కార్యక్రమాలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, ఆయన సహకారంతో అనేక కుటుంబాలు వెలుగు చూశాయని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గం స్వేరోస్ అధ్యక్షులు శాంపొంగు శ్యామ్ సుందర్ ప్రతినిధులు మాగి ముఖేష్‌ను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, స్వేరోస్ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా డిసిసి అధ్యక్షులుగా ఎన్నికైన పున్న కైలాస్ నేత

మునుగోడు నవంబర్ 23 (నిజం న్యూస్): మునుగోడు మండలం పలివెల గ్రామంలో డిసిసి అధ్యక్షులు పున్న కైలాస్ నేత ఎన్నికైన సందర్భంగా పలివెల గ్రామంలో బాణాసంచా పేల్చి మిఠాయి పంపిణీ చేసిన నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...



# ఆంజనేయ స్వామి గుడి హుండీలో కానుకలు చోరీ







**- ముజాహిద్ పురం లో దొంగల ముఠా హల్చల్**
**- నేరాలు నియంత్రించడానికి సిసి కెమెరాలు ఉన్న**
**- నేరాలు జరిగే సమయానికి పనిచేయని సిసి కెమెరాలు**
**- ఇంటి దొంగను ఈశ్వరుడేనా పట్టేనా**

తిరుమలాయ పాలెం నవంబర్ 23 నిజం చెబుతాం న్యూస్,,ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో ముజాహితీపురం గ్రామంలో సు ద్ధవాగు తండా గ్రామపంచాయతీ లో ఒక గ్రామం ముజాహిద్ పురం ఆ పేరు వింటేనే అధికారులకు చుక్కలు అగుపడుతాయి, ఒక మాఫియా అంటూ లేదు, అన్ని మాఫియాలకు అండ ముజాహిద్ పురం,పూర్వకాలంలో కొందరు ముస్తా పురం అనే గ్రామం, ఎక్కువ తెలియదు, కానీ ఇప్పుడుఏ గ్రామంలో లేని విధంగాముందడుగులో ఉన్నది,లైంగిక దాడులకు చిన్న పెద్ద గొడవలు, రేషన్ బియ్యం దందా, ఇసుక మాఫియా, అన్ని కారణాలకు అనుకూలంగా ఉన్న గ్రామం ఏదంటే ఏలెత్తి చూపే గ్రామం ముజాహిద్ పురం,అలాంటి గ్రామంలో గుడి కాదు గుడి గోపురాని కూడా తీసుకెళ్లే విధంగా అగపడుతుంది,అక్కడ ఉన్న ఆ సిసి కెమెరాలు ఆ సమయానికి పనిచేయవు,అలా ఉంటుంది అక్కడ పరిస్థితి మాఫియా జరిగేటప్పుడు దొంగతనాలు జరిగేటప్పుడు లైంగిక ఏ దింపులు జరిగేటప్పుడు చిన్న పెద్ద గొడవలు జరిగినప్పుడు,ఆ కెమెరాలు పనిచేయవు పేరుకేమో ఊరు మొత్తం సీసీ కెమెరాలు,ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు అందులో ఒకటి ఆగపడవు,ఇందులో విచిత్రం ఏమిటంటే అలాంటి సందర్భాలు జరిగినప్పుడే,ఆ కెమెరాను పనిచేయవు, వాటి వెనకాల ఏమున్నది,ఆ కెమెరా వెనకాల్లో ముసుగుల దొంగ ఎవరు,గ్రామంలో ప్రజలు అదోలాన పడుతున్నారు,మరికొందరు ముజాహిద్ పురం గ్రామంలో లేరు అటున్నారు,అధికారులు వచ్చారు ఎంకేర్ చేస్తున్నారు, అన్ని మాపి చేసినట్టే గుడిలో చేసిన దొంగలను పట్టుకుంటారా మాపి చేస్తారు ,

# జర్నలిస్టు సమస్యలపై ఐక్యంగా పోరాడుదాం.

**- టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు**
**- బోనకల్ ప్రెస్ క్లబ్ లో టి. డబ్ల్యూ. జె. ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం**




బోనకల్, నవంబర్ 23 : నిజం చెపుతాం జర్నలిస్టు సమస్యలపై ఐక్యంగా పోరాడుదామని, ప్రతి జర్నలిస్టుకి టీ డబ్ల్యూ జె ఎఫ్ అండగా ఉంటుందని యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు.10 మంది జర్నలిస్టులకు యూనియన్ సభ్యత్వాన్ని అందజేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి అధ్యక్షతన జరిగిన సభలో మిగతా జర్నలిస్టులకు కూడా స్థానిక నాయకులు సభ్యత్వం అందించాలని పల్లా కొండలరావు కోరారు. ఎన్నో సంవత్సరాల నుండి జర్నలిస్టులుగా పనిచేస్తున్న వారికి ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డులు, ఇవ్వకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తుందని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో యూనియన్ జర్నలిస్టులకు అండగా ఉంటుందని అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం మధిర నియోజకవర్గంలో అన్ని మండలాల్లో చేపట్టనున్నట్టు ఆయన తెలిపారు. జర్నలిస్టులందరూ తమ వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని, ప్రజలు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజాక్షేత్రంలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారు యంగల అమరయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి, ఉపాధ్యక్షుడు మంద సత్యానందం, కార్యదర్శి యంగల గౌతం, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ కే బడే,సభ్యులు బాజీ షరీఫ్, కొణతాలపల్లి నాగేశ్వరరావు, తగరం రమేష్,ఎస్.కె మదార్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాథపురం గ్రామంలో ఇందిరమ్మ చీరలులి పంపిణీ కార్యక్రమం

**- ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలమేరకు చీరలు పంపిణీ కార్య**
**-18 సంవత్సరాలు దాటిన అక్కచెల్లెమ్మలకు ఇందిరమ్మ చీర లను పంపిణీ చేసిన చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు**

బోనకల్ నవంబర్ 23 నిజం చెపుతాం తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ప్రజారంజక కార్యక్రమంలో భాగంగా జగన్నాథపురం గ్రామంలో ప్రతి అక్క, చెల్లెమ్మలకు కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ చీరలను పంచి పెట్టడం జరిగింది ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలనలో రాష్ట్రంలోని సుమారు కోటి మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 27 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమే కాకుండా వాటికి యజమానులను చేయడం, అమ్మ ఆదర్శ పాఠశాల నిర్వహణను అప్పగించడం, మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు అప్పగించడం వంటి చర్యల అనేక కార్యక్రమాల ద్వారా వారిని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్తుంది అన్నారు .అలాగే చీరల పంపిణీని ఒక పండుగ వాతావరణంలో జరుపుకోవాలన్నది ప్రజా ప్రభుత్వ విధానం అని అన్నారు .2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంది అని అన్నారు.అలాగే ఆడబిడ్డ ఆర్థికంగా బలపడితే కుటుంబాల్లో సమస్యలకు పరిష్కారం లభిస్తుంది అని అన్నారు.కుల గణన సర్వే సందర్భంగా ఆధార్ నంబర్ నమోదు చేసుకుని ఎక్కడా తప్పులు లేకుండా ప్రతి ఆడబిడ్డకు చీరలు ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా.. కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ..మహిళలు సంతోష ఆనందోత్సవంతో .. కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ.. మళ్ళీ రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో.. మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి,కాంగ్రెస్ నాయకులు తోటకూరి హరీష్, మండేపూడి కిషన్ రావు, తాళ్లూరి రమేష్, మధిర సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వేర్పుల, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెట్టెల కృష్ణ, బీసీ సెల్ నాయకులు వజ్రాల వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులుఅరువురి వెంకటేశ్వర్లు,గ్రామ దీపిక కాశీమల గీత, గ్రామ పెద్దలు,మహిళాలు తదితరులు. పాల్గొన్నారు.



# ఘనంగా రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలు.

డిండి నవంబర్ 23 నిజంచెపుతాం: దేవరకొండ నియోజకవర్గం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిస్వార్థపరుడు నిత్యం ప్రజల్లో ఉండి వారి సమస్యలపై పోరాడేప్రజా సేవకులు. అన్నా అని పిలిస్తే నేనున్నానంటూ ఎప్పుడూ అందుబాటులో ఉండే వ్యక్తి బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్. జన్మదినం నవంబర్ 23 సందర్భంగా వేడుకలను డిండి మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిండి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గిరమోని శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షుడు మహమ్మద్ రషీద్, పున్న లింగమయ్య, పీర్మహమ్మద్, తండుచంద్రయ్య,అన్వర్, అక్బర్, జహంగీర్, ఖలీల్, జైపాల్, గుర్రం సురేష్, నజీర్, ఖదీర్,రామస్వామి, సుంకరి చంద్రయ్య, జామకాయల రామచంద్రం, రేనయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే ప్రభుత్వం కృషి

**- రాష్ట్ర ఆప్కారి, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 23 (నిజం చెపుతాం)

మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళా శక్తి సారె పంపిణీ కార్యక్రమంలో మహిళాభివృద్ధి పై జ్ఞానోదయం కలిగించిన రాష్ట్ర ఆప్కారి, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగ ఆదివారం కొల్లాపూర్ నియోజకవర్గానికి సంబంధించిన వీపనగండ్ల,చిన్నంబావి, పాన్గల్ మండలాలకు సంబంధించిన మహిళా సంఘాల సభ్యులకు వీపనగండ్ల మండలంలో మంత్రి చేతుల మీదుగా చీరలు, లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని






ఇబ్బందుల్లో ఉన్నా .. ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇప్పటికే కొన్ని అమలు చేయడం జరిగిందని, మిగిలిన వాటిని సైతం అమలు చేయడం జరుగుతుందన్నారు. 500 కే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కార్యక్రమం ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్నప్పటికీ సాంకేతిక కారణాల వల్ల కొంతమంది లబ్ధిదారులకు అందడం లేదని వాటిని క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించి త్వరలోనే అర్హులందరికీ అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఒ సరోజ, వీపనగండ్ల, చిన్నంబావి, పాన్గల్ మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మహిళా సమాఖ్య మండల అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు, మండల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో ఘనంగా భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి వేడుకలు..



కాకినాడ, నవంబర్ 23 (నిజం ప్రతినిధి):భగవాన్ శ్రీ సత్యసాయి బాబాను ఆదర్శంగా తీసుకొని ప్రతి వ్యక్తి సమాజంలో సేవ చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి పేర్కొన్నారు.భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్న ఆదేశాల మేరకు ఆదివారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం, వివేకానంద సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం మరియు భగవాన్ శ్రీ సత్యసాయి సేవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ముఖ్య అతిథి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబాను ఆదర్శంగా తీసుకొని సమాజంలో ప్రతి వ్యక్తి సేవ కార్యక్రమాలు చేయాలన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. బాబా ఆధ్యాత్మిక బోధనలు మరియు మానవతా దృక్పథంతో అందించిన సేవా కార్యక్రమాలతో ప్రతిరోజు ప్రసిద్ధి చెందారని, చిన్నతనంలోనే తన ఆధ్యాత్మిక మిషన్ను ప్రకటించి సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, సేవ అనే సూత్రాల ద్వారా మానవాళిని ఆధ్యాత్మికంగా పునరుజ్జీవింపజేయాలనే సంకల్పంతో విశ్వవ్యాప్తంగా తన బోధనలు, సేవలు చేయడం జరిగిందని కొనియాడారు.సత్య సాయి బాబా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, విద్యా, వైద్య ఆధ్యాత్మిక తదితర రంగాలలో వారు విస్తృతంగా చేపట్టిన సేవలు నేటికీ కొనసాగుతున్నాని తెలిపారు. అనంతపురం జిల్లాకు త్రాగు నీరు అందించడం వంటి గొప్ప కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. పుట్టపర్తి నందు బాబా ప్రశాంత నిలయము ఆశ్రమాన్ని స్థాపించారు. పాఠశాలలు, ఆసుపత్రులు నిర్మించడం, గ్రామాలకు తాగునీటి ప్రాజెక్టులు అందించడం వంటి అనేక సేవా కార్యక్రమాల ద్వారా ఆయన అనేక మందిని ప్రేరణగా నిలిచారని అన్నారు. కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు ( కొండబాబు) మాట్లాడుతూ..సత్యసాయి బాబా విద్య, వైద్య ఆధ్యాత్మిక తదితర రంగాలలో వారు విస్తృతంగా చేపట్టిన సేవలు నేటికీ కొనసాగుతున్నాని తెలిపారు. ఆయన అనంతపురం జిల్లాకు త్రాగు నీరు అందించడం వంటి గొప్ప కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. పుట్టపర్తి నందు బాబా ప్రశాంత నిలయము ఆశ్రమాన్ని స్థాపించారని, పాఠశాలలు, ఆసుపత్రులు నిర్మించడం, గ్రామాలకు తాగునీటి ప్రాజెక్టులు అందించడం వంటి అనేక సేవా కార్యక్రమాల ద్వారా ఆయన అనేక మందిని ప్రేరణగా నిలిచారని ఎమ్మెల్యే అన్నారు. తొలుత భగవాన్ శ్రీ సత్య సాయి బాబా చిత్ర పటానికి పూలమాలలు వేసి పూజ కార్యక్రమాలు నిర్వహించి మంగళ హారతులు ఇచ్చారు. సాయి బాబా భక్తులు భజనలు, భక్తి కీర్తనలు పలువురు సాయి సేవా బృందం గానం చేశారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి సభ్యులు కె అశోక్ కుమార్, డా.డి.ఎస్.ఆర్. శ్యామల, సత్య సాయి బాబా జీవిత విశేషాలను ఆయన యొక్క విశిష్టత సబికులకు వివరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జె.వెంకటరావు, డ్రామా పీడీ ఎ.వెంకట లక్ష్మీ, కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎన్. శ్రీధర్, సమాచారం పౌర సంబంధాల అధికారి డి. నాగార్జున, కలెక్టర్ పరిపాలన అధికారి రామ్మోహన్, సత్యసాయి సేవా సమితి సభ్యులు కె .అశోక్ కుమార్, డా.డి ఎస్ ఆర్ శ్యామల , పలువురు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకోట - కానాయిపల్లి శంకర సముద్రం రిజర్వాయర్ సందర్శించిన కల్వకుంట్ల కవిత







**- నిర్వాసిత మహిళలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 23 (నిజం చెపుతాం)

కానాయపల్లి శంకర మహాసముద్రం రిజర్వాయర్ ను 12 ఏళ్లైనా నిర్లక్ష్యం చేస్తున్నారు.ఇక్కడి నిర్వాసితులకు వాళ్ల ప్లాట్ల దగ్గరే ఇళ్లు కట్టించాలి.గతంలో 30, 40 మంది పేర్లు మిస్సయ్యాయి. వాళ్ల పేర్లను యాడ్ చేయాలి.అదే విధంగా ఇప్పుడు కొంతమంది ఊర్ల లేకుండా ఉన్నారు. వారికి కూడా న్యాయం చేయాలి. ఇక అప్పుడు 18 ఏళ్ల నిండని వాళ్లకు ఇప్పుడు 18 ఏళ్లు నిండాయి. వాళ్లందరికీ కూడా న్యాయం చేయాలి. మల్లన్న సాగర్, మిడ్ మానేరు, రంగనాయక సాగర్ నిర్వాసితులకు ఎలా న్యాయం చేశారో అలాగే చేయాలి. వాళ్లకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టి ఇవ్వాలి. అడిగితే గానీ అమ్మ కూడా అన్నం పెట్టదు. మనం కూడా అడిగితేనే వాళ్ళు మనకు న్యాయం చేస్తారు.ఎందరో మగ నాయకులు వచ్చి మీకు న్యాయం చేస్తామని మోసం చేశారు.కానీ నేను మహిళా నాయకురాలిని...మీకు కచ్చితంగా న్యాయం చేస్తానని హామీ ఇస్తున్నాను. అయితే నేను చేసే పోరాటం లో మీరంతా కలిసి రావాలి.ఇప్పుడు నేను అధికారపార్టీలో లేను. అయినా సరే కొట్లాడి మీకు న్యాయం చేస్తా.

## ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పైడాకుల అశోక్ ఏకగ్రీవ ఎన్నిక

గోవిందరావుపేట ప్రతినిధి అక్టోబర్ 23 (నిజం చెపుతాం) నిన్న ఏఐసీసీ నుండి వెలువడిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జాబితా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా పైడాకుల అశోక్ ను ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ మంత్రి సీతక్కకి కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించారు అలాగే పైడాకుల అశోక్ కి అభినందనలు తెలియజేశారు పెద్ద ఎత్తున కార్యకర్తలు రోడ్డు మీదకు వచ్చి బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా పాలడుగు వెంకటకృష్ణ మాట్లాడుతూ పైడాకుల అశోక్ మంచితనాన్ని అందరితో కలిసిపోయే గుణాన్ని మంచి మనసున్న వ్యక్తి అని అలాంటి వ్యక్తికి



మరోసారి అవకాశం ఇచ్చిన ఏఐసీసీ అగ్ర నేతలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు మంత్రి సీతక్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉండగా పార్టీకి అండగా నిలబడి కాంగ్రెస్ పార్టీ జెండాను ములుగు గడ్డమీద నిలిపారు మంత్రి సీతక్క కి చేదోడుగా నిలిచి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు ఏఐసీసీ వారు అశోక్ సేవలను గుర్తించి రెండవసారి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాసరెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి తోపాటు గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ జిల్లా రాష్ట్ర మండల గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులు యూత్ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించిన కొత్తగూడెం జిల్లా వాసి గంధం హారిక..

కొత్తగూడెం 23(నిజం చెప్పుతాం న్యూస్) : రాష్ట్ర రాజధాని నగరం హైదరాబాద్ లో గత మూడు రోజులుగా జరుగుతున్న ఎస్.జి.యఫ్. అండర్ 17 రాష్ట్రస్థాయి రెజ్లింగ్ చాంపియన్షిప్ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు నివాసి గంధం హారిక(17) బంగారు పతకం సాధించింది. ఎస్.జి.యఫ్ జిల్లా స్థాయి పోటీల్లో బంగారు పతకం గెలిచిన హారిక రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై నేడు హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో వరుసగా వరంగల్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలపై గెలిచి బంగారు పతకం సాధించి నేషనల్ పోటీలకు అర్హత సాధించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు లో మధ్య తరగతి వ్యవసాయ కుటుంబానికి చెందిన హారిక చిన్నప్పటి నుండి రెజ్లింగ్ పై ఆసక్తి చూపడంతో వ్యవసాయ దారుడైన తండ్రి బాలరాజు, ప్రభుత్వ టీచర్ అయిన సుజాత కూతురు హారికను ప్రోత్సహిస్తు ప్రముఖ రెజ్లింగ్ కోచ్ కాశీ హుస్సేన్ వద్ద శిక్షణ ఇప్పించారు. అంచెలు అంచెలుగా ఎదుగుతు హారిక నేడు రాష్ట్రస్థాయి లో బంగారు పతకం సాధించింది. ఎస్.జి.యఫ్ అండర్ 17 జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయింది. హారిక జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల సఖీ ఉమెన్ ప్రొటెక్షన్ %ం% వెల్ఫేర్ ఫౌండేషన్ ఛైర్మన్, న్యాయవాది మహమ్మద్ సాదిక్ పాషా తో పాటు పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. భారత దేశం తరుపున ఒలింపిక్స్ లో ఆడి రెజ్లింగ్ లో దేశానికి బంగారు పతకం సాధించాలనేదే తన లక్ష్యం అని గంధం హారిక తెలిపింది. కోచ్ కాశీ హుస్సేన్ కు తనకు సహకారం అందించిన అందరికీ హారిక కృతజ్ఞతలు తెలిపింది.





# వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్లకు దరఖాస్తుల నిమిత్తం జారీ ప్రక్రియ చేసిన తూ.గో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**- 2026-%2027 సంవత్సరా లకు అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ**

నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో) రాజమండ్రి :తూర్పు గోదావరి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు 2026%-%2027 రెండేళ్ల కాలపరిమితికి సంబంధించిన సమాచార%-%పౌర సంబంధాల శాఖ అక్రిడిటేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఛైర్మన్ కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.గతంలో జారీ చేసిన కార్డుల గడువు నవంబర్ 30తో ముగియనున్నందున నూతన అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన జర్నలిస్టులు https://mediarelations.ap.gov.in వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.స్థానిక మీడియా సంస్థలు తమ వివరాలు పోర్టల్లో అప్డేట్ చేసిన తర్వాతే జర్నలిస్టులు దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం జరుగుతుందని,జిల్లా దినపత్రికలు, పీరియాడికల్స్ మరియు కేబుల్ ఛానల్ యాజమాన్యాలు తమ సంస్థలకు సంబంధించిన అవసరమైన పత్రాలను పెన్డ్రైవ్లో పొందుపరిచి, ఒక సెట్ జిరాక్స్ కాపీలతో కలిసి రాజమహేంద్రవరం జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి అందజేయాలని సూచించారు.(బొమ్మూరు లో ఉదయం 10.30 నుంచి సా 5 గంటల) లోగా స్థానిక మీడియా సంస్థల వివరాలు పోర్టల్లో నమోదు అయిన అనంతరం మాత్రమే జర్నలిస్టులు ఆన్లైన్ దరఖాస్తులు చేయాలని కలెక్టర్ సూచించారు.సాటిలైట్ చానల్స్, పెద్ద పత్రికలు నేరుగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.స్థానిక మీడియా సంస్థలు సమర్పించవలసిన పత్రాలపై పత్రికల విషయంలో జిల్లా కలెక్టర్ విశదీకరించారు. 1. దినపత్రికలు/పత్రికలకు పీఆర్జిఐ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్,2. ఏ బి సి/ ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా ఎంప్యానెల్డ్ సిఏ సర్టిఫికేట్ (దినపత్రికలు/పత్రికలకు)సంబంధించి,3. సంస్థ పాన్ కార్డు, గత 2 సంవత్సరాల ఐటీ రిటర్న్స్ (న్యూస్ ఏజెన్సీలకు)సంబంధించిన వివరాలు,4. పీఆర్జిఐ కి సమర్పించిన తాజా వార్షిక రిటర్న్స్ (దినపత్రికలు, పీరియాడికల్స్)ను,5. ముద్రిత/ముద్రణ కాపీల ప్రచురణకర్త సర్టిఫికేట్ (దినపత్రికలు, పీరియాడికల్స్)ను,6. కేబుల్ టీవీ నెట్వర్క్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ / ఏ.పి ఫైబర్నెట్ అధికార లేఖ (కేబుల్ ఛానల్స్),7. షాప్స్ %ం% ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టం / కంపెనీస్ చట్టం కింద రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (న్యూస్ ఏజెన్సీలు)పై పత్రాలను సమర్పించిన అనంతరం అర్హత కలిగిన జర్నలిస్టులు త్వరితగతిన ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

